File Copy
Dept. of Information and Public Relations, Hyd. A. P.

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A. P.

Regd No. H 92

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

Estd 1926

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	"	14-00
3 నెలలకు	"	7-00
విడిగా ప్రతి	7	పైసలు
ఆదివారం సంచిక	10	"

మూడునెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

సంపుటి 17 సంచిక 338 • హైదరాబాదు 23—12—1964 బుధవారం • 4 పేజీలు 7 పైసలు

పాక్ దుండగులచే 10 రోజులలోనే లక్షకుపైగా తుపాకిగుండ్ల ప్రయోగం

జమ్మూ, డిసెంబరు 22

కాశ్మీర్‌లోని భారత గస్తీ కేంద్రాలపై గత పదిరోజులలో పాక్ దుండగులు లక్షకుపైగా తుపాకిగుండ్లు పేల్చారని, ఐతే, ఎంతో కవ్వించినప్పటికీ భారత సైనికులు మాత్రం అపారమైన సహనాన్ని ప్రదర్శించారని జమ్మూ-కాశ్మీరు సమాచార శాఖామంత్రి శ్రీ వి. యమ్. కారిఖ్ నేడొక ప్రకటనలో తెలియజేశారు.

చిన్నతరహా నీటివనరులకు రాష్ట్రానికి రు. 50 లక్షలు

అదనపు సహాయంగా కేంద్ర మంజూరు

న్యూఢిల్లీ, డిసెం 22

1964-65లో చిన్నతరహా నీటి వనరుల కార్యక్రమాన్ని అమలుజరిపేందుకుగాను కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ ఏడు రాష్ట్రాలకు అదనముగా మొత్తం రు. 5.65 కోట్లు మంజూరు చేసింది. యిందులో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించబడిన మొత్తం రూ. 50 లక్షలు.

చిన్నతరహా నీటి వనరులను త్వరితముగా కల్పించేందుకు చర్యలు తీసుకోవలసిందనీ, యీ కార్యక్రమానికి మామూలుగా కేటాయించే మొత్తాన్నీ, యితర వ్యవసాయ కార్యక్రమాలకింద ఆదా అయిన మొత్తాన్నీ చిన్నతరహా నీటి వనరుల కల్పనకే వినియోగించవలసిందనీ, ఏ పరిస్థితులలోనూ ఆ మొత్తాన్ని ఇతర కార్యక్రమాలకు మళ్ళించరాదనీ రాష్ట్ర ప్రభుత్వాలను కోరడమయింది.

దక్షిణ ప్రాంతీయ విద్యుత్ వ్యవహారాల మండలి సమావేశం

బెంగుళూరు, డిసెం 22

దక్షిణ ప్రాంతీయ విద్యుత్తు వ్యవహారాల మండలి ద్వితీయ సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. ఆంధ్ర రాష్ట్ర విద్యుత్తు వ్యవహారాల మండలి అధ్యక్షులు శ్రీ కె. వి. నరసింగరావు యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

అంతర్రాష్ట్రీయ విద్యుత్ ప్రసార మార్గాలను వేయడంలో యింతవరకూ సాధించిన ప్రగతినిగురించి యీ మండలి సుదీర్ఘమైన చర్చ జరిపింది. ఈ కార్యక్రమాన్ని పూర్తిచేసేందుకు గడువును నిర్ణయించింది. దక్షిణ ప్రాంతమంతటా జలవిద్యుత్తు సరఫరాకు ఒకే ఫ్రీక్వెన్సీ ఉండేటట్లు చూసేందుకు గల అవకాశాన్ని గురించి పరిశీలించాలని యీ మండలి నిర్ణయించింది. చతుర్థ పథకాలలో విద్యుదుత్పాదనశక్తిని పెంపొందించేందుకు తగుచర్యలు తీసుకోవలసిందని రాష్ట్రాలకు సిఫార్సు చేయాలని కూడా నిర్ణయించబడింది.

ఈ మండలి తరువాతి సమావేశం 1965 మార్చిలో జరుగుతుంది.

కుటుంబనియంత్రణ వారోత్సవాలు: రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, డిసెం 22

రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఈవేళ కుటుంబ నియంత్రణ వారోత్సవం సందర్భంగా ఇచ్చిన సందేశంలో దేశప్రజల జీవితము సౌభాగ్యవంతం చెయ్యడానికి వీలుగా కుటుంబనియంత్రణ ఆవశ్యకతను గుర్తించవలసిందిగా యావన్మంది ప్రజలకు విజ్ఞప్తిచేశారు. పెద్దఎత్తున కుటుంబనియంత్రణ కార్యక్రమాలను అమలుపరచడానికి ఇందుకు సంబంధించిన కృషిని తీవ్రతరం చెయ్యడానికి ఈవారోత్సవాలు నిర్వహింపబడుతున్నందుకు డాక్టర్ రాధాకృష్ణన్ సంతృప్తి ప్రకటించారు. ఆయన తమ సందేశంలో మనం ఎదుర్కొంటున్న సమస్యలలో జనాభా పెరుగుదల సమస్య తీవ్రమైనదనీ ప్రభుత్వం పరిస్థితిని గుర్తించి పంచవర్ష ప్రణాళికలలో కుటుంబనియంత్రణ కార్యక్రమాలను అమలుపరచడానికి అవసరమయిన నిధులు కేటాయించిందనీ తద్వారా జనాభా పెరుగుదలను అరికట్టడానికి ఉద్దేశించిందని అన్నారు.

నూటమూడవసారి రష్యా వీటో ప్రయోగం

న్యూయార్కు, డిసెం 22

సిరియా, ఇజ్రాయిల్ మధ్య సరిహద్దు సమస్యను 18 వ సంఖ్యగల సరిహద్దు సంఘర్షణను నిరసిస్తూ ప్రవేశపెట్టబడిన అంగ్లో - అమెరికన్ తీర్మానం అమోదించబడకుండా గత రాత్రి భద్రతా సంఘంలో రష్యా 108 వ సారి తన వీటో అధికారాన్ని వినియోగించింది.

పాకిస్తానీల విధ్వంసక చర్యల నిరోధానికి ప్రభుత్వ కృషి

కర్నల్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెం 22

పాకిస్తానీల విధ్వంసక చర్యలను ఎదుర్కొడానికై అన్ని జాగ్రత్తా చర్యలనూ తీసుకోడం జరిగినట్లు ఈవేళ రాజ్యసభలో డిప్యూటీ రక్షణ మంత్రి కర్నల్ డి. ఎస్. రాజు వ్రాతపూర్వక సమాధానంలో తెలిపారు.

ఈ విధ్వంసక కార్యక్రమాలు నిర్వహించేందుకుగాను పాకిస్తానీలు కొందరిని ఎన్నుకొని శిక్షణ ఇస్తున్న మాట తెలుసునని అయితే వీరికి పాకిస్తాను లు సహాయపడుతున్నదీలేనిదీ స్పష్టమైన సమాచారం లేదనీ ఆయన అన్నారు.

యు. పి. ప్రభుత్వ వార్షిక ప్రణాళిక

న్యూఢిల్లీ, డిసెం 22

యు. పి. ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ ఇతర అధికారులు ప్లానింగ్ కమిషన్‌ను కలసి 1965-66 సంవత్సరపు రాష్ట్రప్రణాళికను గూర్చి చర్చించారు. ఐతే ఈ వార్షిక ప్రణాళికలో చేయదలచే వ్యయాన్ని గూర్చి ఒక నిర్ణయం తీసుకోవలసి ఉంది.

ప్రస్తుత సంవత్సరానికై యు. పి. రాష్ట్ర ప్రణాళికకు రు. 154.9 కోట్ల వ్యయానికి అంచనా వేయబడింది.

జాతీయ రక్షణనిధికి విరాళాలు

న్యూఢిల్లీ, డిసెం 22

విజయనగరంలోని పోలీసు శాఖవారు 1964 సవంబరులో జాతీయ రక్షణనిధికి రు-65లు విరాళమిచ్చారు ఇదే నెలలో నల్గొండ జిల్లాలోని పోలీసు సిబ్బంది రక్షణనిధికి రూ-4లు ఇచ్చారు.

గ్రామ గృహనిర్మాణ పథకం అమలుకు సన్నాహక చర్యలు

న్యూఢిల్లీ, డిసెం 22

వచ్చే ప్రణాళికలో గ్రామ గృహ నిర్మాణ పథకాన్ని అమలు పరిచేందుకు ముందు చర్యలు తీసుకోవలసిందిగా కేంద్రగృహనిర్మాణ వ్యవహారాల మంత్రిత్వశాఖ రాష్ట్రప్రభుత్వాలను కోరింది.

గ్రామాలలో ఇళ్లు నిర్మించడానికీ, ఉన్నవాటిని మెరుగుపరచడానికీ ప్రైమ్ మినిస్టర్ శాఖ భారీ పథకాలను తలపెట్టినందున ఈచర్యలవసరమైనది.

చతుర్థ పంచవర్ష ప్రణాళికలో గ్రామ గృహ నిర్మాణ పథకాలకు 70 కోట్ల రూపాయలు కేటాయిస్తారు. ఆ మొత్తము ప్రస్తుత ప్రణాళికలో ఆపథకాలకు కేటాయించిన మొత్తంకంటె 5 రెట్లు ఎక్కువ రాష్ట్ర, జిల్లా, గ్రామ స్థాయిలలో పథకము నిర్వహణ ఏజన్సీలను పటిష్టము చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

సోవియట్ "మిగ్స్" ఇండియా చేరిక: శ్రీ చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెం 22

ఇంతకుముందే మనకు చేరిన కొన్ని మిగ్స్‌తోపాటు "మిజిల్స్" సహాయం చేసేందుకు కూడా సోవియట్ రష్యా అంగీకరించినదని రక్షణమంత్రి తెలియజేశారు.

ప్రెసిడెన్సీలో ఇటీవల మార్పులకు ముందు జరిగిన ఒప్పందం ప్రకారము భారతదేశ రక్షణ దళాలకు తమ సహాయం కొనసాగిస్తూనే ఉండగలమని మాస్కో నూతన ప్రభుత్వము మనకు హామీఇచ్చినదని శ్రీ వై. బి. చ్యవన్ నేడు లోకసభలో ప్రకటించారు.

అయుధాల సహాయం విషయంలో నిర్దిష్టమైన క్రమాన్ని కూడా పాటించగలమని సోవియట్ యూనియన్ అంగీకరించినదని ఆయన అన్నారు.

కొంతకాలం క్రితం ఇంతకుముందే భారతదేశానికి చేరినదనీ ఈరోజే, అక్కడినుండి, మనకు తగు సలహాలు ఇచ్చేందుకు ప్రవీణుల బృందము కూడా రానున్నదని మంత్రి అన్నారు.

చాకలి రేవులకొరకు లక్ష రూపాయలు

కార్పొరేషన్ వార్షిక బడ్జెటులో కేటాయింపు

హైదరాబాదు, జూన్ 22

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్‌లో చాకలిరేవుల నిర్మాణానికి లక్ష రూపాయలు ప్రత్యేకించబడింది-ఇంతకుముందు జంట నగరాలలోని చాకలివారికి రేవు సౌకర్యం లేదు-

మూసప్రతికనో లేక పక్ష ప్రతికనో ప్రారంభించాలని కూడ మున్సిపల్ కార్పొరేషన్ వారు ఆలోచిస్తున్నారు-ఇందుకుగాను బడ్జెటులో వెయ్యి రూపాయలు ప్రత్యేకింపు జరిగింది-

శ్రీ వెంకయ్యకు వైద్యసహాయం

డిప్యూటీ మేయరు శ్రీ వై. వెంకయ్య ఇటీవల ఉస్మానియాలో వైద్య చికిత్స చేయించుకొన్నందుకు ఖర్చుల బాపతు 4 వందల రూపాయల సహాయానికి స్థాయి సంఘానికి దరఖాస్తు పెట్టుకున్నారు-ఈ దరఖాస్తును మంజూరుచేసి ధన సహాయానికి ప్రత్యేక అనుమతిని ఇవ్వవలసినదిగా ప్రభుత్వానికి స్థాయీ సంఘం సిఫార్సు చేసింది-

కేంద్ర రైల్వేల మంత్రి శ్రీ యస్. కె. పాటిల్‌కు బేగంపేట విమానాశ్రయములో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి స్వాగతము చెబుతున్న దృశ్యము.

చక్కెర "బ్లాక్" నిరోధానికి కుటుంబ కార్డుల విడుదల

లోకసభలో మంత్రి సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, డిసెం 22

దేశంలో చక్కెర కంట్రోలుధరలే కాక బైట విడిగా అధికధరలకుకూడ అమ్మబడుతున్నదనే విషయం వాస్తవమేనని కేంద్ర ఆహారశాఖమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోకసభలో అంగీకరించాడు.

కుటుంబకార్డుల విడుదలద్వారా చక్కెర పంపకం క్రమబద్ధంచేసి అధికధరలకు అమ్మకాన్ని నిరోధించేందుకు ప్రభుత్వం సకలచర్యలు గైకొంటూనే ఉన్నదని ఆయన వివరించారు.

కిలోకు రెండురూపాయల చొప్పున చక్కెర బ్లాక్‌మార్కెట్‌లో అమ్మబడుతున్నమాట నిజమేనా అయితే ప్రజలకు అలా కొనవలసిన అవస్థను తొలగించేందుకు ప్రభుత్వము ఏమిచర్యలు గైకొంటున్నదని శ్రీ బెనర్జీ అడిగిన ప్రశ్నకు సమాధానముగా మంత్రి ఈ విషయం తెలియజేశారు.

గ్రామీణ ప్రాంతాలలో కొందరు వ్యక్తులు తమకు అక్కరలేనప్పటికీ కంట్రోలుధరకు పంచదారను కొనుగోలుచేసి దానిని తిరిగి అధికధరలకు అమ్మి డబ్బు చేసుకుంటున్నారని సుబ్రహ్మణ్యం అన్నారు.

కుటుంబకార్డుల విడుదలద్వారా చక్కెర పంపకం క్రమబద్ధంచేసి అధికధరలకు అమ్మకాన్ని నిరోధించేందుకు ప్రభుత్వం సకలచర్యలు గైకొంటూనే ఉన్నదని ఆయన వివరించారు.

కిలోకు రెండురూపాయల చొప్పున చక్కెర బ్లాక్‌మార్కెట్‌లో అమ్మబడుతున్నమాట నిజమేనా అయితే ప్రజలకు అలా కొనవలసిన అవస్థను తొలగించేందుకు ప్రభుత్వము ఏమిచర్యలు గైకొంటున్నదని శ్రీ బెనర్జీ అడిగిన ప్రశ్నకు సమాధానముగా మంత్రి ఈ విషయం తెలియజేశారు.

గ్రామీణ ప్రాంతాలలో కొందరు వ్యక్తులు తమకు అక్కరలేనప్పటికీ కంట్రోలుధరకు పంచదారను కొనుగోలుచేసి దానిని తిరిగి అధికధరలకు అమ్మి డబ్బు చేసుకుంటున్నారని సుబ్రహ్మణ్యం అన్నారు.

సిలోన్‌తో జరిగిన 2వ టెస్టులో కూడా భారతజట్టు ఘనవిజయం

నిరీత వ్యవధికి 35 నిమిషాలు ముందుగానే ఇండియాకు 7 వికెట్లతో ఆట సమాప్తి

హైదరాబాదు, డిసెం 22

నేడిక్కడ ఫతేమైదాన్ స్టేడియములో అంతమయిన రెండవ క్రికెట్ టెస్టులో భారతజట్టు ఏడు వికెట్లతో ఆట ఆఖరయ్యేదానికి 35 నిమిషాలు ముందుగానే సింహళ జట్టును ఓడించి, ఉభయ దేశాల మధ్య జరుగుచున్న మూడు అనధికార టెస్టులలో "రబ్బరు"ను సాధించినది-

ఇంతకు క్రితము బెంగుళూరులో జరిగిన మొదటి టెస్టులో, భారతజట్టు ఇన్నింగ్సు విజయముసాధించిన సంగతి పాఠకులకువిదితమే-ఈరెండవ టెస్టులో స్కోరు తుదివిసరాలిని-

భారతదేశము మొదటి ఇన్నింగ్స్ ఆరు వికెట్లకు 505 పరుగులు (డిక్లేరుడు), రెండవ ఇన్నింగ్సు మూడు వికెట్లకు 154 పరుగులు-

సింహళము మొదటి ఇన్నింగ్సు 280 పరుగులు ఇన్నింగ్సు-ఫాలోఆన్-378 పరుగులు-

ఈపోటీలో అంతము చాల ఉత్సుకత రేకెత్తించింది-ఆట "డ్రా" కాగలదా, లేక భారత జట్టు విజయము పొందగలదా అన్న ప్రశ్న, ప్రేక్షకులను ఆట ఆఖరు నిమిషాల వరకు కుతూహల పరచినది-ఈ పోటీలో మొత్తము 1,317 పరుగులకు 26 వికెట్లు నాలుగు రోజులలో పతనమయ్యాయి-

భారతజట్టు విజయము సాధించడానికి 140 నిమిషములలో 154 పరుగులు సాధించవలసియుండగా ఆగమ్యాన్ని 105నిమిషాలలోనేసాధించింది. ఇరువది ఆరేళ్ళ భారత వికెటు కీపరు ఫరూఖ్ ఇంజనీయరు 102 పరుగులు సాధించి అవుట్ కాకుండా ఉన్నాడు. ఇతడు తన 100పరుగులను సరిగా 100ని మిషాలలో సాధించాడు. ఇంతవరకు ఏ భారతీయ క్రీడాకారుడు 100 పరుగులను ఇంత త్వరితగతిని ఇంత తక్కువ కాలములో సాధించలేదు. ఇతడు మొత్తము పది ఫోరులు కొట్టాడు. ఇతని ప్రతిభ కారణముగ ఏడు సింహళ వికెట్లు పతనమయ్యాయి మొదటి ఇన్నింగ్సులో ముగ్గురినిస్టంపు చేసియు, ముగ్గురిని వారు కొట్టిన బంతులు "క్యాచ్" చేసియు, రెండవ ఇన్నింగ్సులో ఒకరిని స్టంపు చేసియు అవుట్ చేశాడు.

కాని ఈపోటీలో సింహళీయులు ఉత్సాహకరముగా ఆడినతీరు గణనీయమైన అంశము. జట్టు నాయకుడు టిస్సెరా, స్టాన్లీ జయసింఘెలు నాలుగవ వికెటుకై 219 నిమిషాలలో 224 పరుగులుచేసి పోటీ "డ్రా" అవగలదని తోపింపచేశారు. కాని మిగిలిన వికెట్లు త్వరగా పతనమవడములో భారత జట్టుకు విజయావకాశాలు ఏర్పడినవి.

జయసింఘె 288నిమిషాలలో 185 పరుగులను 21 ఫోర్లతోనూ, టిస్సెరా 250 నిమిషాలలో 122 పరుగులను 21 ఫోర్లతోను సాధించారు.

భారత జట్టు రెండవ ఇన్నింగ్సులో పరుగులు సాధించాలన్న తొందరలో జయసింహా, హనుమంత్‌సింగు, బోర్డే త్వరగా అవుటయ్యారు. కాని ఇంజనీయరుయొక్క ప్రతిభవలన భారతజట్టు 5 నిమిషాలుండగానే గెలుపు సాధించినది.

శాస్త్రీయ పద్ధతిలో శీతల గిడ్డంగులు

జనవరి నుంచీ లైసెన్సుల పద్ధతి అమలు

న్యూఢిల్లీ, డిసెం 22

ఆహారోత్పత్తులు చెడిపోకుండానిలవ చేయడానికి శీతల నిలవశాలల స్థాపన, సంరక్షణలను 1964 వ సంవత్సరము శీతల నిలవసాకర్యాలఉత్పత్తి ప్రకారం, 1965 జనవరి 1 వ తేదీ నుంచీ క్రమబద్ధం చేస్తారు.

ఆహారం, పాలు, చేపలు, యితర ఆహారఉత్పత్తులు, కాయకూరలు, బంగాళాదుంపలు, మాంసం శీతలనిలవశాలలో భద్రపరచడానికి అశాలల యజమానులు వ్యవసాయ మార్కెటింగు సలహాదారువద్దనుంచి లైసెన్సులు పొందాలి. భారత ప్రభుత్వానికి చెందిన సాంకేతికసిబ్బంది శీతల నిలవశాలలను తరచ తరచుకూతనిరీక్షణ చేసి వాటి యజమానులకు అవసరమైన సలహాలిస్తారు.

శీతల నిలవశాలలో భద్రపరచిన సరుకుల జాబితాలను ప్రవేశద్వారంవద్ద ప్రముఖస్థంలో ప్రదర్శించాలనీ, అక్కడ నిలవచేసినవాటికి సరిపడని సరుకులను అక్కడ నిలవచేయరాదనీ ఆ ఉత్తర్వులో వున్నది.

నేడే ఉదయం 10-00 గం॥ ప్రారంభం

భక్తిరస ప్రధానమైన పాటలతో కుటుంబముల నాకర్షించు మహత్తర గాథాచిత్రం

నటవర్గం: నాగయ్య - గుమ్మడి - తన్నీంబ

సూర్యకుమారి, సి. ఎస్. ఆర్., రమణారెడ్డి, లింగమూర్తి, రామశర్మ, పి. సూర్యచంద్రరావు, ఋష్యేంద్రమణి, రాజశ్రీ.

గెస్టుఆర్టిస్టులు: ఎ. నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, అంజలీదేవి, రేలంగి, శివాజీగణేశన్.

కబీర్ పాటలు మహమ్మద్ రఫీచే పాడబడినవి.

బసంత్ - హైద్రాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 10-00, 2-00, 6-00, 9-45

మరియు రాజరాజేశ్వరి- వరంగల్ సుందర్- భువనగిరి

రేపటినుండి: రమేష్ - నిజామాబాద్

అణుశక్తి విషయంలో ప్రభుత్వ విధానానికి విస్తృత మద్దతు

అంతర్జాతీయ వ్యవహారాలపై రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 22

ప్రభుత్వము అనుసరించిన అణుశక్తి విధానానికి, అంతర్జాతీయ వ్యవహారాలపై లోకసభలో నేడు జరిగిన చర్చలో తగుమద్దతు లభించింది. ఇండో-చైనా వివాదముపై భారత దృక్పథములో పునరాలోచన అవసరమని కొందరు కాంగ్రెసు సభ్యులు సూచించారు.

మొత్తముమీద, ఏ దేశమునుండీ ఇండియా, అణు రక్షణను కోరియుండలేదని విదేశాంగ వ్యవహారాల శాఖామంత్రి సర్దారు స్వర్ణసింగ్ స్పష్టీకరించారు.

అణ్వాయుధాలు లేని రాజ్యాలకు, అవి కలిగియున్న రాజ్యాలమండి ఏ ప్రమాదము ఉందనే హామీ కూడ తే భారత దేశము కృషి జరిపినట్టు శ్రీ స్వర్ణసింగ్ వివరించారు.

అణు బాంబులు తయారు చేయకూడదన్న భారతప్రభుత్వ విధానాన్ని అత్యధిక సంఖ్యాకులు సమర్థించారు. అలాగే అణ్వాయుధ రహిత రాజ్యాలకు తగు రక్షణ హామీ అవసరమన్న వాదాన్ని పలువురు సమర్థించారు.

జనసంఘ సభ్యుడు శ్రీ వాజ్‌పాయ్, కాంగ్రెసు సభ్యురాలు మిస్. శాంత వశిష్టమాత్రం వ్యతిరేకించారు.

నిరాయుధీకరణకు భారతదేశము అత్యంత ప్రాధాన్యతను ఇచ్చినదని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

సంపూర్ణ నిరాయుధీకరణకు జరుగుతున్న కృషిని విస్తృతపరచి పటిష్టవంతం చేయాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ. ఎస్. పాటక్ సూచించారు.

అసంపూర్ణంగా నేడు ముగిసినచర్చ తిరిగి రేపు కొనసాగనున్నది. స్వతంత్ర సభ్యుడు శ్రీ దయాభాయ్ పటేల్ ప్రసంగిస్తూ విదేశాంగవిభాగములో నెహ్రూయుగంలోవలె ఎటు కాకుండా మధ్యన వేలాడడం మంచిది కాదన్నారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిటు ఆమె కున్న అనుభవంతో విదేశాంగ శాఖామంత్రి సమర్థవంతంగా పని చేయగలదని సభ్యుడు సూచించారు.

డి-యం-కె-సభ్యుడు శ్రీ అన్నాదురై మరియు ఇండోనేషియా ఒప్పందాన్ని ఖండించారు-ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ పటేల్, శ్రీ రఘువాధరెడ్డి కూడ ఈ ఒప్పందాన్ని నిరసించారు.

సమితిలో చైనా సభ్యత్వం విషయములో భారత విధానాన్ని గురించి శ్రీ స్వరణ్‌సింగ్ సమర్థనను పలువురు అభినందించారు-కాని అది సమితి క్రమశిక్షణకు కట్టుబడే ఉండే స్వభావం కొరకు చైనా శాంతి పరిరక్షణ కృషికి భంగం వాటిల్లగలదనే దృష్ట్యా దేశానికి సమితిసభ్యత్వం లభించడం ఆగదని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు-

అంతకుముందు శ్రీ స్వరణ్‌సింగ్ ప్రసంగిస్తూ చైనా చర్య, శాంతిపరిరక్షణకు ఉద్దేశ్యపడలిపునకు జరుగుతున్న కృషికి ఒక గొడ్డలి దెబ్బవంటిదన్నారు.

సమితికి రష్యా చెల్లించవలసిన బకాయిలా గురించి ఏర్పడిన ఉద్రిక్త అస్థిరతా రాజ్యాలాపాయత్న ఫలితంగా సాంకేతికంగా తొలగిపోయినదని బకాయిలుచెల్లించినంతమాత్రాన ఒకదేశం వోటుహక్కును కోల్పోవాలదని స్వరణ్‌సింగ్ అన్నారు.

సమితిలో అమెరికా ప్రతినిధి శ్రీ డీన్‌రస్క్ ఉప్యా ప్రతినిధి శ్రీ గ్రోమికో ఇటీవల తరుచు సమావేశాలు జరిపి ఉభయ దేశాలకు, అంతర్జాతీయ వ్యవహారాలకు సంబంధించిన

-చివరి పేజీ చూడుడు-

మీరు బలహీనత కల్గి యున్నారా!

బలము ఉత్సాహము యౌవనము పొందుటకు గానీ, స్త్రీ పురుష సంబంధ రహస్యముల సంబంధ వ్యాధుల నివారణ కొరకు గానీ మీరు స్వయంగా వెంటనే రాజ్‌పుత్ (గవర్నమెంట్ రిజిస్టర్డ్)గారిని వేళలు ఉ 8-00 గం. నుంచి రాత్రి 8-00 గం. వరకు సంప్రదించండి.

జగజీత్ డిస్పెన్సరీ

న్యూ అగాపురరోడ్,
బాంపల్లి, హైదరాబాద్.

వనస్పతికి రంగు నిర్ణయం

ఏదేశంలోనూ సాధ్యపడలేదని
శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, డిసెం 23

వనస్పతి పరిశ్రమ నుండి ఒత్తిడుల వల్ల శాస్త్రజ్ఞులు వనస్పతికి రంగు నిర్ణయి చలేకున్న ఆరోపణను నేడు లోక్ సభలో కేంద్రవాణిజ్య మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిరాకరించారు. వనస్పతికి రంగు నిర్ణయించడానికి సమస్య చాలా క్లిష్టము. కష్టమూ అయినదనూ ఇతరదేశాలు ఎట్టి నిర్ణయమూ గైకొనలేదని ఆయన అన్నారు.

వనస్పతికి రంగు నిర్ణయించడానికి 15 సంవత్సరాలు పట్టాల్సివస్తుందని శ్రీ సుబ్రహ్మణ్యం శాస్త్రి అన్నారు. అవలు మన జీవిత కాలములో తుదంగు నిర్ణయం జరుగుతుందా అని సర్దార్ కపూర్ సింగ్ సవాలు చేశారు. పోనీ వనస్పతికి రంగుదొరకకపోతే పోయిందిగాని విషపైన నెయ్యికైనా రంగు నిర్ణయిస్తారా అని మరోసారు ప్రశ్నించారు.

రంగు నిర్ణయం చాలాకష్టమనీ ఏ దేశంలోను ఈ నిర్ణయం సాధ్యపడలేదని శ్రీ సుబ్రహ్మణ్యం జవాబిలారు. అయినా రంగు నిర్ణయము పని మానివేయలేదనీ శాస్త్రజ్ఞులు, వివిధ సంఘాలు అందుకై కృషిచేస్తూనే ఉన్నదని కూడా ఆయన అన్నారు.

ఇంకొక ప్రశ్నకు ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ డి.ఆర్. త్యాగి జవాబిస్తూ పాకిస్తాన్ నుండి మరిన్ని నెయ్యం దిగుమతి చేసుకొనే అంశం ప్రభుత్వాలోచనలోఉందనీ ఈమధ్య కరాచీలో భారత ప్రధాని, పాక్ అధ్యక్షుడూ కలిసినప్పుడు ఈ సంగతి ప్రస్తావనకు వచ్చిందనీ చెప్పారు.

శ్రీదాస్ నివేదికలో వెల్లడైనటువంటి చిక్కు కేసులు

పరిశీలనకు పంజాబ్‌లో
త్వరలో కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెం 22

దాస్‌కమిషన్ నివేదికలో వెల్లడైన వివిధ, క్రిమినల్ సంక్లిష్ట కేసులన్నింటినీ పరిశీలించేందు పంజాబ్ ప్రభుత్వం త్వరలోనే ఒక కమిషన్‌ను నియమించనున్నదనీ, దీనికి రిటైర్డుజడ్జి అధ్యక్షులుగా ఉంటారనీ దేశీయాంగశాఖ స్టేట్ మంత్రి శ్రీ బి ఎల్. సోధి నిన్న లోకసభలో హామీఇచ్చారు.

జనసంకార పరిశ్రమ వ్యవహారాలు

పరిశీలన సంఘ సమావేశం

న్యూ ఢిల్లీ, డిసెం 23

జనసంకార వ్యవహారాల పరిశీలక సంఘం ఈరోజు జరిగిన ఈ సమావేశమూ ది జనసంకారిల్లు కార్మికులకు బోనస్ లు చెల్లించే విషయం ఈ సమావేశములో చర్చిస్తారు.

కేంద్ర కార్మిక, ఉపాధికల్పనా శాఖల మంత్రి శ్రీ డి సంజీవయ్య అధ్యక్షతన ఇక్కడ జరిగిన ఈ సంఘ సమావేశంలో ఈ నిర్ణయం చేశారు చ్చారు ఇంకా పూర్తి కాలేదు

వక్షస్థల పోటి

దేవరకొండ, డిసెంబరు 22

దేవరకొండ ఉన్నత పాఠశాలలో ఈనెల 19న మధ్యపాన నిషేధం వలన లాభనష్టాలపై వక్షస్థల పోటి శ్రీ వి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు జి పవోజి, ఎన్. సత్యనారాయణ, పి. భీమపతి, లక్ష్మారెడ్డి, వి అక్కయ్య చిన్నారులు- కె. సుబ్బారావు, వాడపల్లి రెడ్డి -ఉపాధ్యాయులు- ఉపన్యాసాలు చారు. మద్యపానం వలన కష్టనష్టాలని వక్షస్థల పోటిలో తేల్చబడింది.

వైద్య సదుపాయాలు

—×—

నాలుగవ పంచవర్ష ప్రణాళిక కాలములో అమలుపరచడానికి తమ మంత్రిత్వశాఖ చాలా భారీ కార్యక్రమాన్ని, పెద్ద పథకాలను రూపొందించినదని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ మంత్రిణి శ్రీమతి సుశీలా నాయర్ ఇందూరులో ఒక సమావేశములో మాట్లాడుచు తెలిపినారు. ఇందూరులో జరిగిన సమావేశములో మాట్లాడుచు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖా మంత్రిణి డాక్టర్ సుశీలా నాయర్ తెలిపిన వివరాల ప్రకారము రోగ నివారణకు, ఆరోగ్యాభివృద్ధికి అవసరమైన వివిధ కార్యక్రమాలు నాలుగవ పంచవర్ష ప్రణాళిక కాలములో అమలు కాగలవు; జాతీయ ప్రాథమిక మీద అంటు వ్యాధులు, మానసిక వ్యాధుల నివారణ కొరకు తీసుకొనబడు చర్యలు, పోస్టు గ్యాడ్యుయేటు చదువుకు విస్తృతమైన అవకాశాలు, నర్సింగ్ శిక్షణ అవకాశాలు, కాన్సర్ వ్యాధి నిరోధక నివారణ చర్యలు, మందులు తదితర వైద్య పరికరాల ఉత్పత్తి హెచ్చింపు, సంచారక వైద్య కేంద్రాల అభివృద్ధి మొదలయినవి నాలుగవ పంచవర్ష ప్రణాళిక కాలములో కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ చేపట్టనున్న కార్యక్రమాలలో ముఖ్యమైన వి. భారీ కార్యక్రమాలు, పథకాల ద్వారా వైద్య సదుపాయాల విస్తరణకు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ కంకణము ధరించడము చాల సంతోషకరమైన సంగతి.

కాని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ మంత్రిణిగారు తెలిపిన మరికొన్ని విషయాలను గమనించినప్పుడు నేటి మన వైద్య వ్యవస్థ కొంత లోపభూయిష్టముగా నున్నదని స్పష్టము కాగలదు; ఇందువలన కొంత నిరుత్సాహము గూడా యేర్పడగలదు. ఇందూరులోనే మాట్లాడుచు దేశములోని మొత్తము నాలుగువేల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలయందు అయిదునూర్లకేంద్రాలలో అసలు డాక్టర్లు లేనేలేరని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రిణిగారు వెల్లడించినారు; డాక్టర్లులేని వైద్యశాలల అన్నింటి సంఖ్య బహుశః మంత్రిణిగారి దృష్టిలోనికి రాకపోవచ్చును; డాక్టర్లులేని వైద్యశాలల సంఖ్య, ఒకవేళ ఉండినప్పటికిని లేనివిధముగా నే ఉండెడి వైద్యశాలలలో కలుపుకొని, యింతకంటెను యెక్కువ ఉండగలదని మా అనుమానము. చాల వైద్యశాలలయందు డాక్టర్లు ఉన్నప్పటికిని రోగులపట శ్రద్ధతీసుకొనరని, వైద్య సహాయము సరిగా లభ్యము కాదని ప్రతిరోజు పత్రికలలో వార్తలు ప్రచురితమగుచున్నవి.

నిజానికి యీ మధ్య వైద్యశాలల పరిస్థితులను గుర్తించి

లాంఛనోధి సంవత్సర మార్గశిర అమావాస్య పంచమి వ 9-58 ముః రా 12-34 వ వ 1-20 మొ: 2-58 వరకు

శాలివాహన శకము: 2-10-1886
28-12-1964 బుధవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35250

28 డిసెంబర్ 1964
బుధ వారము

ప్రచురితమగుచున్న విమర్శలు మిక్కిలి ఆందోళనను కలిగించుచున్నవి. వైద్యశాలలయందు అన్ని విభాగాలు సవినీతి ప్రబలముగా నున్నదని ప్రతిరోజు వార్తలు అందుచున్నవి; వైద్యశాలలలో సులభముగా, ముక్కుసూటిగా ప్రవేశము దొరుకకపోయిన, సరిహైనమందులు, అవసరమైన మందులు రోగులకు లభ్యముకావనియు, రోగులకు వైద్యశాలలయందు రక్షణలేదనియు, డాక్టర్లు తదితరులు రోగుల ప్రాణాలను యేమాత్రము లెక్కచేయరనియు సర్వసాధారణముగా విమర్శలు వినబడుచున్నవి. రాజధానినగరములోని, మరికొన్ని ముఖ్యమైన జిల్లా కేంద్రాలలోని వైద్యశాలల అవకతవకలను గురించి యింతకుముందు పెక్కు విమర్శలు ప్రకటితమైనవి; చాల విమర్శలను గురించి పరిశీలనలు, విచారణలు జరుగుచున్నట్లు శాసనసభలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిగారు తెలిపినారు. అందువలన ప్రణాళిక కాలములో కోట్ల రూపాయలను ఖర్చుచేసినంత మాత్రాన ప్రయోజనములేదు; ఫలితాలు సామాన్యుని అందుబాటులోనికి వచ్చినప్పుడే ప్రణాళిక ఆశయాలు ఫలప్రదము కాగలవు.

శబ్దార్థ రసగత ధ్వనులచే దీపించు మహాకావ్యం

వసుచరిత్ర వైశిష్ట్యాన్నిగురించి శ్రీచిలుకూరి పాపయ్యశాస్త్రి వివరణ

హైదరాబాద్, డిసెం 22

ఆంధ్ర సారస్వత పరిషత్తు శతవసంతములో పరిషత్తు పక్షాన శ్రీచిలుకూరి పాపయ్యశాస్త్రి రామరాజ భూషణ మహాకవిని గూర్చి రెండు ఉపన్యాసము లిచ్చారు.

మొదటి దినమున శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి సభకు అధ్యక్షతవహించి తమ తొలిపలుకులలో వ్యంగ్యమును గూర్చి సంగ్రహముగా తెలిపి రామరాజ భూషణుని రచనలలోని వ్యంగ్యరీతులనుదాహరించారు. ఉపన్యాసకులు శ్రీచిలుకూరి పాపయ్యశాస్త్రి వసుచరిత్రలోని రచనలోని వ్యంగ్య వైభవమును గూర్చి ప్రసంగించారు. వసుచరిత్రము అధమశ్రేణిలో శ్రేష్ఠదగిన శ్లేష కావ్యము కాదనీ, అది శబ్దార్థ రసగతధ్వనులచే దీపించుచున్న మహాకావ్య రత్నమనీ, రామరాజ భూషణుని అనేక పద్యములనుదాహరిస్తూ చక్కగా సమన్వయించి అతని వ్యంగ్య వైభవమును ఆయన నిరూపించారు.

రెండవదినము సభకు డా॥ పి. రామరాజు అధ్యక్షత వహించారు. నేడు శ్రీచిలుకూరి పాపయ్యశాస్త్రి "రామరాజ భూషణుని సంగీత కళా రహస్య నిరూపణము" ఉపన్యసించారు. రామరాజ భూషణుడు శాస్త్రముగా పిన్నవొన్న "సంగీత కళారహస్య నిధి" అన్న పేరుదము పరిధిగా తగియున్నదో, వసుచరిత్రము నందే యే పట్టుల సంగీత కళా రహస్యములు పెట్టుల్లేఖించెనో సాహిత్యమునకు భంగములేకుండ సంగీతశాస్త్ర విషయములెట్లు ప్రస్తావించబడినవో శ్రీశాస్త్రి వివరించారు. ఆంధ్రదేశము నందలి సుప్రసిద్ధగాయక పారంపర్య శ్రేష్ఠులు వసుచరిత్ర పద్యముల పెట్టులేణలో పలికించిరో అందుకు వారావద్యములకు స్వరప్రస్తారముల పెట్టులేసికొనిరో కూడా ఆయన వివరించారు.

ఈ రెండు దినములును నగరము నందలి ప్రసిద్ధ పండితులు, కవులు విమర్శకులు, సాహిత్యాభిమానులు ఈ సాహితీ సదస్సులకు హాజరైనారు. శ్రీపాపయ్యశాస్త్రిని ఆంధ్రసారస్వత పరిషత్తు ఉచితరీతి సత్కరించింది.

.....

బాలాగంజులో ఎన్నికల సభ

హైదరాబాద్, డిసెం 22

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు బాలాగంజ్ నియోజకవర్గం నుండి జరిగే ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ ధర్మపాల్ పోటీ నిలుచుండ్డారు. నగర కాంగ్రెసుకమిటీ మొన్న ఎన్నికల ప్రచారం నిమిత్తం ఒక బహిరంగసభ జరిపింది నగర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎం. సత్యనారాయణ అధ్యక్షతవహించారు శ్రీయుతులు పండిత శ్రీ నిరంజన్, శ్రీ యూసుఫ్. పి- బి- రాజు ప్రభృతులు ప్రసంగించారు.

.....

కరీంనగర్ జిల్లా లోకల్ లైబ్రరీ అధ్యక్షుడి

పెద్దపల్లి డివిజన్ నుండి
సభ్యుల ఎన్నికలు

పెద్దపల్లి, డిసెం 22

ఇందుర్తి గ్రామానికి చెందిన శ్రీ యం: మనోహరరెడ్డి, ఎలియార్ గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీనారాయణ కరీంనగరు జిల్లా లోకల్ లైబ్రరీ అధ్యక్షుడుగా పెద్దపల్లి డివిజన్ పల్లెకు లైబ్రరీనుండి ఎన్నికయినారు-

.....

టోకుధరల సూచి పెరుగుదల

న్యూఢిల్లీ, డిసెం 22

1964 డిసెంబరు 5 వ తేదీతో అంతమైనవారంలో అధికారిక టోకు ధరలసూచి [1958 మార్చి నెలలో అంతమైన సంవత్సరంలో మారు ప్రతిపదికగా తీసుకొంటే] 156.9 కి పెరిగింది. అంతకు ముందు వారములోఇది నవరించిన శాతం ప్రకారం 155.6కు మాత్రమే పెరిగింది. ఇది అంతకు ముందు నెల మొదటివారంలో కంటే మూడింట 1.6 వంతులు, ఒక సంవత్సరం క్రిందట కంటే మూడింట 17.1 వంతులు ఎక్కువ.

ఆకలి మరణాలను లెక్కించే గడియారం

చార్, డిసెం 22

ఆకలి బాధపడుతూ ఏటేట అనుక్షణమూ పృథ్వీమీద ఎక్కడో ఒకచోట ఎవరో ఒకరు చనిపోతున్నారని సూచించడానికి "ఆకలి-గడియారం" హోవార్ అర్మనీ హెడరల్ రివల్లిక్ సెంటర్ స్టేషన్‌లో ప్రతిష్ఠించబడింది. ఈగడియారం ప్రతిష్ఠాపనోత్సవంలో ప్రధాని జార్జి డిడరిక్ "మానవ కోటికి అవగాహం (బ్రెడ్ ఫర్ మిలియన్స్) నిధికి యథాశక్తి విరాళమివ్వవలసిందనీ అర్మను లందరికీ విజ్ఞప్తి చేశారు. అర్మనీలోని ఇవాంజిలికల్ చర్చివారు ఈ "మానవ కోటికి అవగాహం" కార్యక్రమము ప్రారంభించారు. ఇటీవల యీసంవత్సరానికి 9 కోట్ల 82 లక్షల 90 వేల రూపాయలు సేకరించడమైనది. ప్రపంచంలోని మొదటి ఇదిన ప్రాంతాలలోని పేదరికాన్ని నిర్మూలించడానికి పారిశ్రామికంగా అభివృద్ధిపొందిన దేశాలు బాధ్యత వహించాలని, యిది అదేశాల నైతిక ధర్మమని ప్రధానిచెప్పారు. ఈగడియారం ప్రపంచంలోని ఆకలి మరణాలను లెక్కించునట్లుగా ప్రతి క్షణమూ ఒక సంఖ్యను నమోదుచేసుకొంటుంది.

.....

సుప్రీంకోర్టు జడ్జిగా శ్రీరామస్వామి నియమకం

న్యూఢిల్లీ, డిసెం 23

పాట్నా హైకోర్టు చీఫ్ జస్టిస్ వైద్యనాథయర్ రామస్వామి సుప్రీంకోర్టు జడ్జిగా నియమింపబడినటుల గవర్నరు వెలువడిన హోంమంత్రిత్వశాఖ ప్రకటన వల్ల తెలుస్తున్నది.

ఇదే ప్రకటనలో పాట్నా హైకోర్టు జడ్జి జలీల్ అహ్మద్ బదిస్సా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమింపబడినటులుమీచింపబడినవని బదిస్సా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రామస్వామి లక్ష్మీనరసింహం పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమింపబడినారు.

.....

బొంబాయిలో 150 మంది కేంద్రఉద్యోగుల నిరశనదీక్ష

బొంబాయి, డిసెం 22

పెరిగిన జీవనవ్యయాన్నిబట్టి తమ వేతనాల హెచ్చింపనందుకు ఆక్షేపణగా బాంబాయి 150 మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు బొంబాయి నగరంలోని వివిధ కేంద్రప్రభుత్వ కార్యాలయాలముందు నిన్న సాయంత్రము నుండి 48 గంటల నిరశనదీక్షను ప్రారంభించారు.

ఒక సంవత్సరంలోగా జీవనవ్యయ సూచి పది పాయింట్లకన్నా ఎక్కువ పెరిగిన 50 శాతంవరకు వేతనాలు హెచ్చింపు చేయాలన్న సూత్రాన్ని కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉన్నదని కేంద్రప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ కౌన్సిల్ కార్యదర్శి జోషీ ఒక ప్రకటనలో ఈ సందర్భంగా తెలిపారు.

జాతీయ పరిశోధనా సంస్థ

కృషివల్ల 182లక్షల విదేశీ ద్రవ్యం ఆదా

న్యూఢిల్లీ, డిసెం 22

ఈ దేశములోని జాతీయాభివృద్ధి సంస్థ సమకూర్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవటం మూలముగా 1963-64 సంవత్సరంలో రూ. 182లక్షలు విదేశమారక ద్రవ్యం జరా అయినదని అంచనా వేశారు. గిందటేడు రూ. 190 లక్షలు జరా అయినది.

జాతీయాభివృద్ధి సంస్థ 10వ వార్షిక నివేదికలో ఈ సమాచారము తెలుపబడింది. 1964 మార్చి 31 లోపూర్తయిన యేడాదికి ఈ నివేదిక తయారు చేయబడింది.

దేశంలో 18 పరిశోధనా సంస్థలూ పత్రులూ 88 కొత్త విషయాలను కనిపెట్టారని ఈనివేదికలోవుంది. వీటిలో కొత్తగా కనిపెట్టిన 280 విషయాలను అమలు పరచటంద్వారా మార్చేయటము జరిగింది, అంటే 401 విషయాలను మార్చేసి అమలు పరచటము జరుగుతుందన్న మాట.

ఈ జాతీయాభివృద్ధి సంస్థ లెక్కలను పరిశీలించగా దానిలో రూ. 1.90 లక్షలు లోటు వున్నట్లు తెలుస్తున్నది. 1962-63లో ఈ లోటు రూ. 8.10 లక్షలు వుంది. రాయల్టీలు అధికంగా లభించడం అభివృద్ధిపనులకు పెట్టుబడి కాకుండా వాటిపైన యితర ఖర్చు తగ్గటం, పనిచేస్తున్న యేడాదిలో పరిశోధనా వ్యవహారాల ఖర్చుగూడా తగ్గడం మూలముగానే ఈలోటు తగ్గిందని ఈ నివేదికలోపట్టి తెలుస్తున్నది. ఈ సంస్థ లక్ష్యాలను గుర్తుంచుకుంటే, ఈ లోటుకు ప్రాధాన్యంయివ్వవలసిన అవసరం లేదని తెలియగలదని ఈ నివేదికలో వుంది.

వివిధ విధానాలను జాతీయాభివృద్ధి కొరకు వినియోగించుకోవటం మూలముగా 1963-64 సంవత్సరంలో రూ. 182లక్షలు విదేశమారక ద్రవ్యం జరా అయినదని అంచనా వేశారు. గిందటేడు రూ. 190 లక్షలు జరా అయినది.

జాతీయాభివృద్ధి సంస్థ 10వ వార్షిక నివేదికలో ఈ సమాచారము తెలుపబడింది. 1964 మార్చి 31 లోపూర్తయిన యేడాదికి ఈ నివేదిక తయారు చేయబడింది.

జాతీయ పరిశోధనాభివృద్ధి సంస్థ కార్యక్రమాలు అభివృద్ధి పొందుతున్నట్టుల వివరాలను గూడా ఈనివేదికలో యిచ్చారు.

భారతకంపెనీల చట్టము గిందట జాతీయ పరిశోధనాభివృద్ధి సంస్థ రిజిస్టరు చేయబడింది. దీని కార్యాలయము డైరెక్టర్ల బోర్డులో 12 మంది సభ్యులున్నారు. డా॥ఎస్. హుస్సేన్ జహీర్, డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడు.

.....

విద్యార్థి సంఘ నాయకుని చలన చిత్ర ప్రదర్శనం

దేవరకొండ, డిసెం 22

ఉన్నత పాఠశాల దేవరకొండ విద్యార్థి సంఘం వనభోజనార్థం స్థానిక వసంత్ టాకీసులో "మర్మయోగి" చిత్రమును ఈ నెల 13 న ప్రదర్శించారు. సుమారు 400 రూపాయలు ఆదాయము వచ్చినది. ఆతి త్వరలో ఆ ఆదాయాన్ని విద్యార్థి బృందం విద్యాసహకారమునకై వెళ్లనున్నట్లు తెలుస్తున్నది.

వినియోగదార్ల సహకార సంఘాల నిర్వహణ

అభివృద్ధిపరచేందుకు ఉపసంఘ నియామకం

హైదరాబాదు, డిసెం 22

వినియోగదార్ల సహకార స్టోర్సు రాష్ట్రస్థాయి సమన్వయ కమిటీ మన రాష్ట్రంలోని వినియోగదార్ల సహకార సంఘాల పరిస్థితి ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో పారంభించిన వినియోగదార్ల సహకార స్టోర్సు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వినిమయ స్టోర్సు పారిశ్రామిక ఉద్యోగుల వినిమయ స్టోర్సు నిర్వహణను గూర్చి విచారించింది.

సహకారసంఘాల రిజిస్ట్రార్ అందజేసిన నివేదికనుబట్టి ఈ సంఘాల నిర్వహణ సంతృప్తికరంగాలేదని, ముఖ్యముగా కేంద్ర ప్రభుత్వ స్కీముకింద ప్రారంభించినసహకారస్టోర్సు ఎక్కువ నష్టాన్ని గడించాయని ఈ కమిటీ గ్రహించినది. అందువల్ల వీని పరిస్థితుల అభివృద్ధిపరచడానికి తగు సూచనలుచేయ ఈ కమిటి ఒక ఉపసంఘాన్ని వేసింది. దీనిలో సహకార సంఘాల రిజిస్ట్రారు రిజిస్ట్రారు జి. చంద్రశేఖరం, వి. విశ్వేశ్వరరావు ఎం. ఎల్. ఎ, శ్రీరాములు ఎన్ జి.ఓ.ల సంఘాధ్యక్షులు, ప్రొఫెసర్ కె.ఎస్. రాఘవన్ నేటర్ హైదరాబాదు కన్సూమర్సు కో-ఆపరేటివ్ హౌసైటీ అధ్యక్షులు కలరు. దీనికి సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రార్ కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

ఈ కమిటీ రాష్ట్రంలోని ముఖ్య ప్రదేశాలుపర్యటించి అక్కడివినియోగదార్ల సహకార స్టోర్సును పరిశీలించగలదు.

.....

ధువరన్ ధర్మల్ విద్యుత్కేంద్రం

గుజరాత్ విద్యుచ్ఛక్తి బోర్డు
అధ్యక్షునిచే ప్రారంభోత్సవం

అహ్మదాబాద్, డిసెం 22

250 మెగావాట్ల ధువరన్ ధర్మల్ విద్యుత్కేంద్రానికి చెందిన తొలిటర్బైన్ ఉత్పాదక యూనిట్‌ను నిన్న గుజరాత్ విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ హెచ్. ఎం. పటేల్ లాంఛనప్రాయంగా ప్రారంభించారు. ఒక మిటరొక్క ఆయన విద్యుచ్ఛక్తి 132 కె- సి- లైనుద్వారా బరోడా నగరములోని ఒక సబ్ స్టేషనుకు సరఫరా కావించారు.

అహ్మదాబాద్‌కు 86 మైళ్ళదూరాన ఒక చిన్న గ్రామములో నిర్మాణమైన ఈ ధువరన్ విద్యుత్కేంద్రం దేశం మొత్తంమీద వాయువుద్వారా, బొగ్గు ద్వారా, నూనెద్వారా పనిచేయగల మొట్టమొదటి విద్యుత్కేంద్రం. అమెరికా సహాయంతో 80 కోట్ల రూపాయల వ్యయంతో ఈ విద్యుత్కేంద్రం నిర్మాణమైంది.

అలహాబాద్‌లో అఖిలభారత స్కౌట్లు - గైడ్ల సమ్మేళనం

హైదరాబాద్, డిసెం 22

అలహాబాద్‌లో డిసెంబరు 27 నుండి 31 వరకూజరిగే అఖిలభారతస్కౌట్లు-గైడ్లసమ్మేళనంలో పాల్గొనానికయి ఆంధ్రప్రదేశ్ నుండి 650 మందిస్కౌట్లు గైడ్లు దశాయకులు పి. ఎం. మూర్తి, శ్రీమతి ఎం. ఎం. తెలెల్ల నాయకత్వాన ప్రత్యేక రైలులో 24 న ఉదయం బయలుదేరి వెళ్తారు. కొలి అఖిలభారత స్కౌట్లు-గైడ్ల సమ్మేళనం 1958 డిసెంబరులో హైదరాబాద్‌లో జరిగింది.

.....

ఒరిస్సా ముఖ్యమంత్రి రాజీనామా సంభవం కావచ్చు

న్యూఢిల్లీ, డిసెం 22

ఒరిస్సా మంత్రులు అవినీతి ఆరోపణల విచారించిన కేంద్రమంత్రి మండలి ఉపసంఘం ఒరిస్సా ముఖ్యమంత్రి బిజేన్ మిశ్రాను రాజీనామా ఇవ్వమని కోరగలదనీ అదే విధంగా ఒరిస్సా రాష్ట్ర ప్లానింగ్ బోర్డు అధ్యక్షుడు నందా తప్పుకోవ నివదిగా నిజపట్నాయక్‌కు సలహా ఇవ్వగలదని తలచడుచున్నది.

యురేనియం-235

ఉత్పత్తిప్లాంటుస్థాపనోద్దేశంలేదని
ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, డిసెం 22

సమీప భవిష్యత్తులో దేశమందు యురేనియం-235 ఉత్పత్తి చేసేప్లాంటు ఏర్పాటును గురించిన ప్రతిపాదన ఏమీ ప్రభుత్వం దృష్టిలోలేదని నేడు రాజ్యసభలో ప్రధాని శ్రీ శాస్త్రి తెలియజేశారు. వాయుశక్తిద్వారా విద్యుత్ తయారుచే పద్ధతిని సహజమైన యురేనియం నుండి యురేనియం - 235 ను తత్పత్తి చేస్తారు. ఇది చాలా ఖర్చుతో కూడిన పద్ధతి. ఇందుకు విద్యుచ్ఛక్తి చాలా వ్యయమౌతుంది.

లేఖిణాళి

ఆంధ్ర విశ్వవిద్యాలయం
జాప్యాలు

అయ్యా!

ఇటీవల రిజిస్టర్లు యిచ్చినప్పటికీ, ఎక్కువరోజులుగడచినప్పటికీ, గవర్నమెంటు ప్రైవేటింగు కాలేజీలోని కొందరు విద్యార్థులకు, ఆంధ్రవిశ్వవిద్యాలయము అధికారులు యింతవరకునూ మైగ్రేషను సర్టిఫికెట్లు పంపలేదు అది చాలా శోచనీయమైన విషయము. [పరీక్షా దరఖాస్తులతోపాటు మైగ్రేషన్ సర్టిఫికెట్లను యీనెల 5 వ తేదీలోగానే ఉస్మానియా విశ్వవిద్యాలయమువకు పంపవలసియుండెను.)

కనుక యిప్పటికయినను ఆంధ్ర విశ్వవిద్యాలయాధికారులు యీవిషయములో తగుచర్యత్వరగా తీసుకోవలసినదిగా అభిలషిస్తున్నాము.

ఇట్లు
జి.ఆర్. కె. రెడ్డి
విద్యార్థి సంఘ సంయుక్త కార్యదర్శి
గవర్నమెంటు ప్రైవేటింగు కాలేజీ
వరంగల్లు
మానుకోట-28-12-64

.....

అంకుశాపురం గ్రామంలో రేషన్ దుకాణం అవశ్యకత

అయ్యా!

మఠంకేరమునకు సమీపమునగల అంకుశాపురం గ్రామములో దాదాపు 4 వేల జనాభాగలదు. గ్రామమునకు చక్కెరకోటా ఉంది. దాదాపు 4 మాసములనుండి ఆసరేలోత్తిగా ఈచక్కెర కోటా దొరకడంలేదు. మఠంకేరము వరకు 4 మైళ్లు పడవు కాలియాత్రపేట అచ్చటచక్కెర నిమిత్తంక్యూలో నిలుచుండవలసి 1/2కిలో ఇస్తారు గోధుమలు వేయబడుతూలేవు. కావున ప్రభుత్వాధికారులు దయచేసి వెంటనే ఈ గ్రామములో రేషన్ దుకాణము ఏర్పాటు చేసి నియ్యము, చక్కెర, గోధుమలు ఇప్పించగలరని ప్రార్థించుచున్నాము.

ఇట్లు
నోముల లక్ష్మీనర్సయ్య
నోముల శ్రీరాములు

.....

12 గంటలపాటు కలకత్తాలో కనీవినీ ఎరుగని ట్రాఫిక్ రద్దీ

కలకత్తా, డిసెం 22

ఇటీవలగా ఎన్నడూ కనీవినీ ఎరుగనంత ట్రాఫిక్ రద్దీ నిన్న 12 గంటలు సంభవించింది. హౌరా కలకత్తాల మధ్య దీనివల్ల ట్రాఫిక్ ఆగిపోయింది. నిన్న ఉదయం 10-30 బి ఒక స్టేట్ బస్సు ఇంజను చెడిపోయి ఆగిపోయింది. వెంటనే కొందరు అధికారులు ఇతరులు గుమిగూడి బస్సును నడుపవలసిందిగా చేశారు. దాని ప్రయాణికులను రవాణా అధికారులుమధ్య సంఘర్షణ ప్రారంభమైంది. ఆవరం ఎక్కువై పోయారు. ట్రాఫిక్ ట్రాఫిక్ జాముదువల్ల ఆగిపోయింది.

ఈ ట్రాఫిక్ రద్దీ పెరిగి పెరిగి రాత్రి 11 గంటలవరకూ హౌరా బ్రిడ్జిమీద అన్ని రకాల వాహనాలూ నిలిచిపోయాయి. అప్పటికి జనం పలచబడ్డారు. పోలీసులు జనాన్ని తరిమివేశారు. 35 గురిని అరెస్టు చేశారు.

కేరళలో కాంగ్రెసుకు ఎన్నికలపొత్తు ఉండదు

కేంద్ర మంత్రి శ్రీ ఎస్. కె
పాటిల్ తెలిపిన

హైదరాబాదు, డిసెం 22

కేరళ మధ్యంతర ఎన్నికల్లో పార్టీతోనూ పొత్తులేకుండానే కాంగ్రెసు పోటీ చేస్తుందని కేంద్ర రైల్వేలమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ విలేఖరులగోష్ఠిలో తెలిపారు-

మునుపు కేరళలో కాంగ్రెసుపార్టీ ముస్లింలీగ్‌తోను ఇతరులతోనుచేతులు కలిపి పని చేసినప్పటి అనుభవాన్ని బట్టిచూస్తే అపొత్తు ఏమంత సజావయినదనిపించలేదనీ నిర్ణాంశాలను బలిచేసి కాంగ్రెసు కుదుర్చుకోవాలని కాంగ్రెసు పూనుకోవాలనదని శ్రీ పాటిల్ అన్నారు-

కిందటిసారి కేరళలో మధ్యంతర ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెసు ఎన్నికల విధానాన్ని రూపొందించినది శ్రీ పాటిల్.

ఈ మాటు కేరళకు ఎప్పుడు వెళ్తారని ఒక విలేఖరి ప్రశ్నించగా ఇప్పటి వరకూ ఏమీ ఆలోచనలేదని ఆయన చెప్పారు-

కైరాన్‌కొడుకు అరెస్టు

అమృతసర్, డిసెం 22

పర్తాపసింగ్ కైరాన్ కొడుకు గురిందర్‌సింగ్ కైరాన్‌ను పోలీసులు నిన్న మధ్యాహ్నం అరెస్టు చేశారు ఈనని స్వాధీనమగు నాంధన్ థియేటర్‌లో పోలీసులు ఈతని అరెస్టుచేసి సివిల్ లైన్స్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వెళ్ళారు.

నాట్య విద్యాలయం తరగతులు

హైదరాబాద్, డిసె 22

రవీంద్రభారతి భవనంలో ఆంధ్ర ప్రదేశ్ నాట్యసంఘం ఆధ్వర్యాన నిర్వహించబడుతున్న నాట్యవిద్యాలయంలో థియేటరు ఆర్టు డిప్లొమా తరగతులు ఈ వరి 20నుండి ప్రారంభమౌతాయి. ఇది రెండేళ్ళకోర్సు. దరఖాస్తులు చేరవలసిన ఆఖరుగడువు తేదీ జనవరి 15.

సేల్ ఆఫీసర్ కార్యాలయం, కో-ఆపరేటివ్ సొసైటీస్,
సిటీ సర్కిల్, హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్

ఎ. సి నెం. 523/62/తె తేదీ: 14-12-1964

వేలం ప్రకటన

1. డిక్రీహోల్డర్:- ప్రుడెన్షియల్ కో-ఆపరేటివ్ సెంట్రల్ అర్బన్ బ్యాంక్, లిమిటెడ్, సికింద్రాబాద్.
వెర్సస్
శ్రీ నవాబ్ మహమ్మద్ హోస్ దార్ ఖాన్ (జడ్జిమెంట్ బాకీదారు)

డిక్రీ పైకం: 18,571-65 పైసలు తదుపరి వడ్డీ. నిర్వహణ ఖరీదు మరియు ఇతర లీగల్ ఖర్చులు.

కాకట్టు ఇటి నెం. 1452 (పాతది) మరియు 1-1-198 (కొత్తది) చిక్కడపల్లి, హైదరాబాద్‌నందు 28-12-1964 సా॥ 2-0 గం. వేలం చేయబడును. కొనదలచేవారికి స్వర్ణావకాశం వేలం సమయంలో ప్రదేశములో ఇంటిని తనిఖీ చేయవచ్చును.

షరతులు

1. వేలం అయిన వెంటనే స్థిరాస్తి ధరయొక్క 15% కు సమానమైన పైకమును కొనే సమయంలో సేల్ ఆఫీసర్‌కు డిపాజిట్ చెల్లించవలెను. అట్టి డిపాజిట్ చెల్లించని యెడల ఆస్తి తిరిగి అమ్మబడును.
2. మిగతా పైకము మరియు సర్టిఫికెట్‌కొరకు స్టాంపు ఫీజుకై కోరబడిన పైకమును అమ్మకం తేదీనుండి 15 రోజులలోపున చెల్లించవలెను.
3. పైన పేర్కొన్న గడువు లోపున డబ్బు చెల్లించనియెడల డిపాజిట్ స్వాధీనపరుచుకొని ఆస్తి తిరిగి వేలంవేయబడును. అట్టి కొనగోలుదారు ఆస్తికిగల హక్కులు మరియు తిరిగి అమ్ముటలో ఏవిధమైన డబ్బులోని భాగమునకు పూర్తి హక్కులు వదులుకోవలెను. తరువాత వేలంలో డిక్రీ పైకమునకు తక్కువ డబ్బు వచ్చేయెడల అట్టి వ్యత్యాసం మొదటి పాటదారు చెల్లించవలెను. ఎక్కువ పైకం వచ్చేయెడల క్లెయిమ్ చేయుటకు హక్కులేదు.
4. వేలం అమ్మకమును ఖాయపరుచుట లేక రద్దుచేయుటకు డిప్యూటీ రిజిస్ట్రార్ కోఆపరేటివ్ సొసైటీ, సిటీ సర్కిల్, హైదరాబాద్‌వారికి హక్కుగలదు. అమ్మకం ఖాయం చేయనియెడల పాటదారునే చెల్లించిన డిపాజిట్ వాపసు చేయబడును.
5. ఏ కారణము చూపక డిప్యూటీ రిజిస్ట్రార్ ఉత్తర్వులో యెప్పుడైనా వేలం తేదీ మార్చవచ్చును.
6. ఇతర వివరములు, నిబంధనలు ఆంధ్రప్రదేశ్ 1964 కో-ఆపరేటివ్ సొసైటీల VII చట్టపు నిబంధనల ప్రకారం నిర్వహించబడును.

సరిహద్దులు: ఉత్తరం: స్థలం,
దక్షిణం: ఇంటి నెం. 1453 మరియు 1459 మరియు కాళ్ల నెం. 1452.
తూర్పు: హైదరాబాద్, ముషీరాబాద్ సిమెంటి రోడ్.
పడమర: స్థలం.

(సం) సేల్ ఆఫీసర్
కో-ఆపరేటివ్ సొసైటీస్, సిటీ సర్కిల్ హైదరాబాద్



హైదరాబాద్-ఎ

గురువారం డిసెంబరు 24

ఉ॥ 405.4 మీ (740 కి లో సై) 6-30 సుప్రభాతము 6-40 అం-వా. 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6-55 సూక్తి ముక్తావళి: 7-00 తె-వా, 7-15 సంకీర్తనము (భక్తి పాటలు), 7-30 శ్రీ ఎస్. బాల సుబ్రహ్మణ్యం 7-45 సంగీత శిక్ష 8-00 అం-వా, 8-15విజయవాడవార్తలు, 8-30 విజయవాడ వార్తలు, 9-00 వార్తా సారసమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీలకు (ఉర్దూ). 1-30 చిత్రగీతము, 1-40 హిం-వా, 1-50 తె-వా. 2-00 సుగం సంగీత్, 2-10 ఉర్దూలో వార్తలు, 2-20 మండోలిన్ పదన్, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం 6-20 హైదరాబాద్ నివేదిక, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ నివేదిక. 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-45 క్రిస్మస్ గీతాలు, 8-55 వార్తాంశం, 9-00 అం-వా, 9-15 ఉర్దూలో వార్తలు, 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము (విజయవాడ నుండి రిలే). 10-30 అం-వా. 10-35హైదరాబాద్ నివేదిక, 11-00 వార్తాసారసమాప్తి.

హైదరాబాద్-బి

ఉ॥ 89.42 మీ (3355 కి లో సై) హైదరాబాద్ సూప్రభాతము, 6-30 హైదరాబాదు ఎ వేళ, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వేళ. 9-00 వార్తాసార సమాప్తి.

మ॥ 42.02 మీ (7140 కిలోసై) 12-30 హైదరాబాదు ఎ వేళ, 1-00 పాఠాల సారాంశ దేవి 1-30 హైదరాబాద్ ఎ వేళ, 2-10 పాఠాల సారాంశ దేవి, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 60.12 మీ (4990 కిలోసై) 6-00 హైదరాబాదు ఎ వేళ, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 8-55 హైదరాబాద్ ఎ వేళ, 9-15 ఆంగ్లంలో, 9-30 సంగీతోత్సవము(మద్రాస్ నుండి రిలే), 10-30 హైదరాబాద్ ఎ వేళ, 10-35 సంగీతోత్సవం, (మద్రాస్ నుండి రిలే), 11-00 వార్తాసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే మండలం

నేడే లోకసభలో రైల్వే మంత్రిచే వివరాల ప్రకటన

హైదరాబాద్, డిసెం 22

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే మండలాన్ని ఏర్పరచడంగూర్చి రేపు పార్లమెంటులో రైల్వేలమంత్రి ఎస్-కె-పాటిల్ వివరాల ప్రకటిస్తారని అశించబడుతున్నది-

ఇక్కడికి వచ్చిన రైల్వేమంత్రిని ప్రతిపక్షప్రతినిధులు కలుసుకొని రైల్వే మండలాన్ని గూర్చి ప్రశ్నించగా తాము రేపు పార్లమెంటులో దీనికి సంబంధించిన వివరాల ప్రకటింపగలమని సూచనచేశారు-

వివిధ రైల్వేమండలాల పునర్నిర్మాణము గూర్చి సమీప భవిష్యత్తులో ఏమైనా అవకాశం కలదా? అన్న ప్రశ్నకు వివిధ మండలాల యొక్క రైల్వేలాకపోకల సామర్థ్యాని, బట్టి ఈ మండలాల పునర్విభజింపవచ్చునని 1951లోనే పాలసీర్జయాన్ని తీసుకొనడమైందని సమీపభవిష్యత్తులో ఇట్టి పునర్నిర్మాణానికి అవకాశం కలదని శ్రీ పాటిల్ చెప్పారు

నాల్గవ ప్రణాళికలో రైల్వేలైన్ల విస్తరణకుసంబంధించి ఏమైనా స్కీములున్నాయా? అన్న ప్రశ్నకు నాల్గవ ప్రణాళికలో రైల్వేబడ్జెటులో రు. 82 కోట్లు తగ్గించబడినదని. ఈతోత రైల్వే లైన్ల విస్తరణ కార్యక్రమంపై ప్రభావాన్ని వేయగలదని అడుగుల్లు రైల్వే లైన్ల విస్తరణగూర్చి నిశ్చయంగా తాము ప్రస్తుతం చెప్పజాలమన్నారు.

భారత రైల్వేలలో స్టీమ్ ఇంజన్లతీసివేసి ఎలక్ట్రిక్ మరియు డీసెల్ ఇంజన్ల ప్రవేశపెట్టడానికి తాము ఆలోచిస్తున్నామని పాటిల్ అన్నారు. ఇప్పుడు మనం డిసెల్ మరియు ఎలక్ట్రిక్ రైలింజన్ల దిగుమతిచేసుకుంటున్నాం, వీనికయి విదేశీ మారకద్రవ్యం కొంత అవసరమవుతున్నది- మన దేశములో గూడా డీసెల్ మరియు ఎలక్ట్రిక్ రైలింజనులు తయారుచేయడం ప్రారంభమైంది- వీని ఉత్పత్తి పెరిగినా కొద్దీ విదేశీ మారకద్రవ్యం ఈ రైలింజన్ల పద్దుపై తగ్గగలదు-

భారతదేశం- రైల్వేబోగీల్ల తయారుచేసి అఫ్రికా మరియు ఆగ్నేయ ఆసియాదేశాలకు యెగుమతి చేస్తున్నది- బోగీల్ల తయారీలో మనం నిపుణతను సంపాదించాము అని పాటిల్ తెలిపారు.

మహబూబ్‌నగరు జిలా చేనేత కార్యకర్తల సమ్మేళనం

హైదరాబాద్, డిసెం 22

మహబూబ్‌నగర్ జిల్లా చేనేత కార్యకర్తల సమ్మేళనము, 25 వ తేదీ ఉదయం, మహబూబ్‌నగరులో శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షతన జరుగగలదు. ఈ సమ్మేళనములో ప్రముఖ చేనేత నాయకులు, జిల్లా సంఘాల ప్రతినిధులు పాల్గొని, చేనేత పరిశ్రమ, సహకార సంఘాల యెదుటగల వివిధ సమస్యలపై చర్చలుజరిపి, నిర్ణయాలు తీసుకొంటారు- కేంద్ర సంఘ కార్యదర్శి శ్రీ వి. వెంకటవర్ధన్యయ్య ఇటీవల విదేశ శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన సందర్భంగా, జిల్లా చేనేత కాంగ్రెస్ సంఘాల వతంగా అభినందన సభ కూడా జరుగుతుంది.

హైదరాబాద్-సి

[245.9 మీ [1220 కిలోసై]
వివిధభారతి (రిలే)

విజయవాడ

ఉ॥ 357.1 మీ. (840 కిలోసై) 6-30 సుప్రభోదయం: 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగము, 7-30 ఆముదాలపల్లి వెంకటపతి: నాదస్వరం,8-00 అం-వా, 8-15ప్రాంజలి 8-30 ఎమ్. బాలకురిశిశృష్ణ, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే), 1-00 అముదాలపల్లివెంకటపతి: నాదస్వరం, 1-30 వాద్య సంగీతము, 1-40 హిం-వా, 1-50 తె-వా. 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానికవార్తలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 వార్తాంశం, (హైదరాబాద్ నుండి రిలే). 6-2 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సంగీతోత్సవం, (మద్రాస్ నుండి రిలే), 8-30 (ఢిల్లీ నుండి రిలే), 8-45 లలిత సంగీతము. 8-55, ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15ఆంగ్లంలో, 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము, 10-30 అం-వా. 10-35 వార్తాసారసమాప్తి.

విజయవాడ - బి

200 మీ [1500 కిలోసై]
వివిధ భారతి (రిలే)

ప్రజాస్వామ్యప్రగతికి ప్రతిఒక్క దేశీయుడూ కృషి చేయాలి

భారత ప్రధాన న్యాయమూర్తి గజేంద్రగడ్కర్ సలహా

బొరంగాబాద్, డిసెం 22

గోవర్ధన పర్వతాన్ని శ్రీకృష్ణుడు ఎత్తాడన్న మహాభారతగాథను తాము మూఢ మ్మక లోకాన అభ్యుదయకరమైన దృక్పథంతో విశ్వసిస్తున్నామని భారత ప్రధాన న్యాయమూర్తి పి బి గజేంద్రగడ్కర్ నిన్న ఇక్కడ అన్నారు-

ఐతే శ్రీకృష్ణుడు ఒక్కడు గోవర్ధనగిరిని ఎత్తకపోయి ఉండవచ్చునని ఈ పర్వతాన్ని ఎత్తడంలో వేలాది మంది తోడ్పడి ఉంటారని, ఆతని నాయకత్వములో పని చేసి ఉంటారని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

బొరంగాబాద్ మున్సిపాలిటీ తమకు సమర్పించిన పౌరసన్మాన పత్రానికి సమాధానమిస్తూ గజేంద్రగడ్కర్ పై విధముగా తెలిపారు- ఇప్పుడు ప్రజాస్వామ్యమనే సర్వతాన్ని యెత్తడానికి మన దేశంలోని ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి చేయూతనివ్వాలని కోరారు.

చెంటివారి 'ఒలంపిక్'

అవిటితన నూర్మూలనకు కృషి

వాషింగ్టన్, డిసెం 22

చెంటివారికోసం నిర్వహించే పదవి అంతర్జాతీయ క్రీడలపోటీలు ఈ అవిటితనం నిర్మూలనకు ప్రాధాన్యమైన కొత్తపోటీగా భావించబడుతున్నాయి

"చెంటివారి ఒలంపిక్స్" సంస్థానికి గౌరవాధ్యక్షులుగా ప్రెసిడెంట్ జాన్సన్‌కు ఈ ఉత్సవ నిర్వాహక సంఘ సభ్యులు ఇటీవలే వాషింగ్టన్ లో ప్రెసిడెంట్ జాన్సన్‌కు ఈ పోటీలకు 27 దేశాల నుంచి 700 మంది చెంటివారు పాల్గొంటారనుకొంటున్నారు. ఈ ఒలంపిక్సు 1924 లో మొదట ప్రారంభమైనాయి.

నూరేళ్ళ వాడు ప్రెసిడెంట్ అబ్రహాం లిండన్ గెలాడెటి కళాశాల స్థాపన ఉత్సవమీద దేశవాలుదేశారు. ప్రపంచంలో చెంటివారి ఉన్నత విద్యా సంస్థ ఇది ఒక్కటే.

చెంటివారి ఒలంపిక్ క్రీడలు ప్రతి నాలేళ్ళ కొకసారి జరుగుతుంటాయి. 1961లో ఇవి హెల్సింకిలో జరిగాయి.

శివనాథ్ దారక్ స్మారక విద్యాలయానికి రేడియో విరాళం

హైదరాబాదు, డిసెం 22

శివనాథ్ దారక్ స్మారక విద్యాలయం సర్వప్రతినిధి సమావేశం చార్మినారులోని శ్రీ హనుమాన్ దాస్ దారక్ గృహంలో జరిగింది. ప్రస్తుతపు రాత్రి పాఠశాలను పగటి పాఠశాలగా నిర్వహించాలని తీర్మానిస్తూ శ్రీ హనుమాన్ దాస్ రేడియో విరాళాన్ని ప్రకటించారు.

యువజనులకు ఎన్. సి. సి. చేయూత

వివేకవర్ధిని కాలేజీలో శ్రీ పాటిల్ ప్రసంగం

హైదరాబాద్, డిసెం 22

శీలనిర్మాణానికి, క్రమశిక్షణాత్మక దృక్పథానికి నేషనల్ కేడెట్ కోర్ యువజనులకు చేయూతగా ఉన్నదని కేంద్రరైల్వేల మంత్రి శ్రీ ఎస్. కె పాటిల్ ఈఉదయం వివేకవర్ధిని కాలేజీలో ఎన్- సి. సి. సామాజిక దినోత్సవానికి అధ్యక్షతవహిస్తూ అన్నారు.

ఎన్. సి. సి. ద్వారా యుద్ధ సమయములో దేశరక్షణకు సమర్థులయ్యే యువకులు లభించడమే కాక శాంతి సమయములో సత్పౌరులు కూడా దేశానికి సమకూరుతారని శ్రీ పాటిల్ అన్నారు- యుద్ధాల్ని నిరోధించగల నవసమాజ నిర్మాణాన్ని మరల నిర్మిస్తున్నాం, అంత వరకూ దేశరక్షణ పటిష్టతకు సంసిద్ధత మాత్రం తప్పని సరి అని ఆయన అన్నారు

ఈబాడుమత్తుల్ని గురించి ఒక విమర్శ ఉంది, కాస్త సరిగా నిటారుగా కూడా వడవలేరని అంటారు ఇందుకు కారణం ఎన్. సి. సి. శిక్షణవంటిదేదీ వారికి చిన్నతనంలో అందే అవకాశాలు లేకపోవడమే, అని శ్రీ పాటిల్ ధాటిగా పేర్కొన్నారు.

వివేకవర్ధిని కాలేజీ కోర్ నుగురించి లోలుత లెఫ్టినెంట్ శివరాజ్ కాలేజీ నివేదిక సమర్పించారు.

పశ్చిమ జర్మనీలో భారత వారోత్సవం

స్టుట్‌గార్టులో కార్యక్రమాలు

బాన్, డిసెం 22

పశ్చిమ జర్మనీలోని పెద్ద అంతర్జాతీయ సంస్థలలో స్టుట్‌గార్టులోని జర్మనీ భారత్ సంఘం ఒకటిగా వుంది పశ్చిమ జర్మనీ ప్రజలను భారతదేశం ఇంతగా ఆకర్షించడానికి కారణంగా వారి జీవిత విధానాలలో వున్న వైవిధ్యాలెన్నో ఉదాహరించవచ్చు జర్మనీ-భారత్ సంబంధాలు సంస్కృతి-ఆర్థికం-వ్యక్తిగత అనుబంధాలు అనే మూడు వున్నాది రాళ్ళమీద స్థిరంగా నిలకొన్నాయి. 18 సంవత్సరాల క్రిందట నెలకొల్పబడిన ఈ సంస్థ. ఈ సంవత్సరపు వార్షికోత్సవంలో "భారత వారోత్సవా"న్ని పెక్కు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆర్థికోపన్యాసాలతో ఏర్పాటు చేసింది.

ఈ ఉత్సవాలలో ప్రముఖంగా పేర్కొనదగినది స్టుట్‌గార్టులోని లీడర్ హాల్‌లో జరిగిన అలీ అక్బర్ ఖాన్ సరోద్ సంగీత కచేరీ. భారత వ్యవసాయ స్థితిగతులపై జరిగిన ఉపన్యాసాలకు కూడా పెక్కుమంది హాజరైనారు. యాంత్రిక వ్యవసాయంవల్ల భారతదేశంలో సాంఘికంగా- ఆర్థికముగా వచ్చే ప్రభావాలను ప్రొఫెసర్ డాక్టర్ పిల్లర్ -హైడెల్‌బర్గులోని అగ్నేయాసియా సంస్థ ప్రతినిధి- వివరించారు రిక్షామజాలివృద్ధికి పశ్చిమ జర్మనీ చేస్తున్న సహాయానికి రూర్కెలా ఉక్కు కర్మాగారం ఒక నిదర్శనంగా వుంది. ఈ సాంస్కృతిక ఉత్సవాలు దక్షిణజర్మనీలోని హైడల్‌బర్గు విశ్వవిద్యాలయం కేంద్రంగా జరిగినవి. డాక్టరు శెల్మాంట్ భారత చిత్రకళను గురించి డాక్టరు హాకర్ భారత వేదాంత తత్వాన్ని గురించి ఉపన్యసించారు.

ఈ సంస్థ శాఖకు ఆర్థిక సలహా సంఘం ఎంతగా జయప్రదమైనదీ డాక్టర్ అడిల్ బర్టు వీస్కైడ్డు వివరించారు. ప్రముఖ జర్మన్ పారిశ్రామికులు, బ్యాంకర్లు దీనిలో సభ్యులుగా వుండి, అప్పుడప్పుడు సమావేశమై జర్మనీ-భారత్ ఆర్థిక సంబంధాలను మెరుగు పరచడాన్ని గురించి చర్చలు కొనసాగిస్తారు. దీనివల్ల పశ్చిమ జర్మనీకి భారత వస్తువుల ఎగుమతి పెరిగింది. ఫ్రాంక్ ఫర్టులో భారతవాణిజ్య కేంద్రం స్థాపనకు చారిత్రికమైంది.

స్టుట్‌గార్టునగరం మధ్యలో జర్మనీ-భారత్ వాణిజ్య కంపెనీ వారు, భారత వస్తువులతో "మహారాజా" అనే పేరున స్టోర్సును ఏర్పాటు చేశారు. ఇక్కడ సుందరమైన భారత వస్తువులను కొనేవారు నానాటికి పెరుగుతున్నారు. కాశ్మీరు కళవస్తువులు, దక్షిణ భారత దంతపు సామానులు, కాశీ చీరెలు, జయపూరు వెండి వస్తువులు ఇక్కడ లభ్యం అవుతాయి. చివరకు ఆహార ప్రియులకు భారత్ తేయాకు, సుగంధ ద్రవ్యాలు కూడా ఇక్కడ సరసమైన ధరలకు లభించగలవు.

మందపల్లిలో యువజన సంఘ స్థాపన

సిద్దిపేట, డిసెం 22

మందపల్లి-కాలూరా సిద్దిపేట-లో నూతన మునగ యువజన సంఘం స్థాపించబడినది.

గ్రామ సర్పంచు శ్రీ తడ్కపల్లి మల్లయ్య అధ్యక్షతన సమావేశము జరిగినది. సమావేశములో పంచాయతి సమితి ఎస్. ఇ. ఓ. దేశాభివృద్ధికయి యువకులు కృషి చేయవలసినదిగా ఉద్బోధిస్తూ ఉపన్యసించారు.

తరువాత ఎన్నికలు జరిగినవి. ఈ క్రింది కార్యవర్గము ఏకగ్రీవముగా ఎన్నుకోబడినది.

అధ్యక్షులు: శ్రీ టి. ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ బి. లక్ష్మారెడ్డి, కార్యదర్శి: శ్రీ ఎ. పెద్దారెడ్డి, కోశాధికారి: శ్రీ కె రంగారెడ్డి.

6 వ సంయుక్త వారం
ప్రతిరోజు వేలాది ప్రేక్షకులు చూచి ఆనందిస్తున్న చిత్రం
సుబోధ్ ముఖర్జీ ప్రొడక్షన్స్:
ఏప్రిల్ ఫూల్
(ఈస్టుమన్ కలర్)

తా: సైరాబాను, విశ్వజిత్, జయంత్, సజ్జన్, బి.ఎస్. జోహార్.
నిర్మాత, దర్శకుడు: సుబోధ్ ముఖర్జీ.
సంగీత: శంకర్ జైకిషన్.
అశోక్ -హైదరాబాద్
మినర్వా-సికింద్రాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30
—లక్ష్మీ కర్పర్స్ రిలీజ్.

11 వ వారం

రీగల్ -హైదరాబాద్
ఆటలు: 6-30, 9-30
సెలెక్టు-బోలారం
ఆటలు: 2-30, 6-00, 9-30.
2వ వారం!
ప్రభాత్ -నిజామాబాద్
తరువరి మార్పు:
రాహత్ విజయలక్ష్మి
ముషీరాబాద్ అమీర్ పేట
—పూర్ణా రిలీజ్.

నేటి రాత్రి
శ్రవణపేయమైన భక్తి గీతములతో ప్రేక్షకుల తన్మయులనేయు మహత్తర పౌరాణిక గాథా చిత్రం.
రంగ్‌లోక్స్:
సంత్ జ్ఞానేశ్వర్
(హిందీ)

తా॥ సుధీర్‌కుమార్, బాబులు సురేఖ సులోచన, సాహుమోదక్, అనిత్ సేన్, మధుమతి, జీవన్.
దర్శకత్వం: మణిభాయ్ వ్యాస్
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
రాయల్ మనోహర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
—విజయ రిలీజ్.

నేటి రాత్రి
భరణిస:
చక్రపాణి
తా: నాగేశ్వరరావు, భానుమతి, సి ఎస్. ఆర్. రమణారెడ్డి.
దర్శకత్వం: రామకృష్ణ.
రాజేశ్వర్
సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00 9-30.
—ఎస్ ఎస్. ఎ పి రిలీజ్.

7వ వారం

సంగీతం: ఘంటసాల
తా: ఎన్. టి. రామారావు, అంజలి.
జగత్ -హైదరాబాద్
ఆటలు 6-00, 9-30

4వ సంయుక్త వారం:
వి. శాంతారామ్:
గీత్ గాయా పత్థరోనే
(ఈస్టుమన్ కలర్)

తా॥ రాజశ్రీ శాంతారాం, తిలోత్తమ భారతి, సురేంద్ర, కె. చాటి.
దర్శకత్వం: వి. శాంతారాం
నౌరంగ్ నటరాజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30.
—విజయ రిలీజ్.

6వ సంయుక్త వారం
ఛాయాచిత్ర వారి
మంచి మనిషి
దిరెక్టరి
కె.త్రత్నగాథ్
సాగర్ -హైదరాబాద్ అలంకార్ -సికింద్రాబాద్
ప్రతిరోజు 8 ఆటలు: 2-30, 6-00, 9-30
—వాణి రిలీజ్

ఆటలు: 6-30, 9-30
హోవర్డు హోక్స్ సమర్పించు:
హటారి
టెక్నికలర్‌లో ఆఫ్రికా, టాంగనీకాలో తీసుకొనిన చిత్రం
మీ పిల్లలతో చూడండి! స్వంత పిల్లలు లేనియెడల స్నేహితుల పిల్లలను తీసుకొనివచ్చి పూర్తి వినోదాన్ని పొందండి.
ప్రతిరోజు అడ్వాన్సు బుకింగ్:
11 నుండి 1 గం. మరియు 4 నుండి 7 వరకు
మొదటి రెండు వారములు కాంప్లిమెంటరీలు లేవు
ప్లాజా - సికింద్రాబాద్

ఆరోగ్యము మరియు సంతోషము కొరకై
మీ కుటుంబమును నియంత్రణము గావించండి

మీ కుటుంబ నియంత్రణ కొరకు ఉచిత సలహా మరియు వివరములకు మీ సమీపమున గల,
కుటుంబ నియంత్రణ కేంద్రమును దర్శించండి.
చిన్న కుటుంబమే సంతోషకరమైన కుటుంబము. దీనిని మరవ కండి
DA 64/482

కరీంనగరం జిల్లాలో 6 సైన్సు కాలేజీల స్థాపనకు కృషి

జిల్లా 'సైన్సు ఫెయిర్' సభలో శ్రీ చొక్కారావు వెల్లడి

-పి. వి-

కరీంనగరం, డిసెం 22

కరీంనగరుజిల్లాలో 6 సైన్సు డిగ్రీకళాశాలలను స్థాపించుటకు జిల్లా పరిషద్ కృషిచేయుచున్నదని వచ్చేసంవత్సరంలో సిరిసిల్ల, జమ్మికుంటలలో కళాశాలలు ప్రారంభమగునని, యీ ఉద్యమానికి పరిజిలా కారణము జిల్లా పరిజిలలోని పరిగాధవిద్యాసక్తి ఉత్సాహములే అనియు, ప్రతి తాలూకాలో ఒక సైన్సు కళాశాలను స్థాపించుటయే తమధ్యేయమని ఈనెల 18వజిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ చొక్కారావు విజ్ఞానశాస్త్ర ఉత్సవాలను ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు. జిల్లాలోని 120 సెకండరీ పాఠశాలలలో సైన్సు ఉపాధ్యాయుల కొరతను గూర్చి శ్రీ చొక్కారావు ప్రస్తావిస్తూ; ఉపాధ్యాయులకిచ్చే జీతాలు తక్కువ వృత్తులలో వారికంటె తక్కువగ ఉండుటచేతనే మేధావులయిన యువకులను ఉపాధ్యాయ వృత్తి ఆకర్షించుట లేదని వక్కాణించారు. జాతీయ దృక్పథంతో ప్రజలలోని అవిద్యను నిర్మూలనము చేయుటకు అధ్యాపకులు ముందుకు రావాలని అభ్యర్థించారు.

సైన్సుపోధన స్థాయి

ప్రభుత్వ బహుజార్థ సాధకోన్నత పాఠశాలలో జరిగిన రెండు రోజుల ఉత్సవాల ప్రారంభోత్సవ సభకు కరీంనగరు ఎస్.ఆర్.ఆర్. కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ ఎ. వి. చలపతిరావు తమ అధ్యక్షోపన్యాసంలో మన దేశంలో పరిశోధన కార్యక్రమానికి భారీఖర్చు వ్యయమగుచున్నను ఆశించి ఫలితాలు రేకూరకపోవడానికి హేతువు సెకండరీ పాఠశాలలలో సైన్స్‌బోధనాస్థాయిని పరిశోధనకనుగుణ్యముగా పెంపొందించకపోవడం. బోధకులకు తక్కువ జీతాలు, సైన్సుసామగ్రి కొరతయని వ్యక్తంచేశారు. సభికుల హర్షధ్వనిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సి. జోసెఫ్ ఐజాక్ ఈ "సైన్సుఫెయిర్" జిల్లాలో ప్రప్రథమయత్నమనియు, ఉత్సవాల జాతీయోద్దేశ్యాలను వివరిస్తూ జిల్లాలోని ఉన్నత పాఠశాలలు ఎక్కువ సంఖ్యలో ప్రదర్శనానికి వస్తువులను పంపినందుకు అభినందించారు. అనంతరం శ్రీబొక్కారావు విజ్ఞానశాస్త్ర ప్రదర్శనాన్ని ప్రారంభించారు.

వక్తృత్వ పోటీలు

మధ్యాహ్నము "విజ్ఞాన శాస్త్రము మానవప్రగతికి దోహద కారియా?" అను అంశముపై జరిగిన విద్యార్థి వక్తృత్వపోటీలను, వరంగల్ ప్రెయినింగ్ కళాశాల శాస్త్రాధ్యాపక ప్రిన్సిపల్ శ్రీ నెల్లుట్ల వెంకటేశ్వరరావునిర్వహించారు. సాయంత్రము వరంగల్ ఎజ్యుకేషన్ సర్వీసెస్ వారిచేవిజ్ఞానశాస్త్రానికి సంబంధించిన ఫిల్ము ప్రదర్శనము ఏర్పాటు చేయబడింది. "వ్యవసాయం లేక పరిశ్రమఅభివృద్ధిలో విజ్ఞానశాస్త్ర పాత్ర" అను శీర్షికపై వ్యాసరచన పోటీలు కూడా జరిగినవి. 19వ తేది ఉదయం విద్యార్థులచే శాస్త్రవిషయాలపై రచనలు చదువబడినవి. "సైన్సుఫెయిర్"ను వరంగల్ ఎజ్యుకేషన్ సర్వీసెస్ కోఆర్డినేటర్ శ్రీ సి. వెంకటరమణ నిర్వహించారు. మధ్యాహ్నము వివిధ శాస్త్ర విషయాలపై ప్రత్యేక రచనలను, ఎస్.ఆర్.ఆర్. కాలేజ్ ఉపన్యాసకులు శ్రీ పి. యస్. రామచంద్రరావు, శ్రీ జి.వి.జి. కృష్ణమూర్తి, శ్రీ రాజగోపాలరావు, శ్రీ ధర్మయ్య సమర్పించారు. బహుమతి ప్రదానం పరిషద్ డిప్యూటీ సెక్రటరీ శ్రీ కె. నారాయణస్వామి కావించారు. "సైన్సు ఫెయిర్" కార్యదర్శి శ్రీ డి. రాజన్న కృతజ్ఞతాభివందనములర్పించారు. ఈ క్రింది విధముగా వివిధ పాఠశాలలచే బహుమతులు పొందబడినవి. ఫార్టులు-జిల్లా పరిషద్ హైస్కూల్ ఎలకతుర్తి-ప్రథమ-; ప్రభుత్వోన్నత పాఠశాల కరీంనగరు -ద్వితీయ;-సమూనాలు - పరిషద్ హైస్కూలు వేములవాడ -ప్రథమ,- ప్రభుత్వోన్నత పాఠశాల కరీంనగరు - ద్వితీయ-, సేకరణ-ప్రభుత్వ బహుజార్థ సాధకోన్నత పాఠశాల, కరీంనగర్. -ప్రథమ, ద్వితీయ-, చిత్రరువులు - ఎలకతుర్తి -ప్రథమ-; స్లయిడులు - సిరిసిల్ల -ప్రథమ-' ప్రయోగాలు - వేములవాడ -ప్రథమ-, బహుజార్థ సాధకోన్నత పాఠశాల, కరీంనగర్ -ద్వితీయ-: వక్తృత్వపోటీలు - శ్రీ ఆర్. రాజయ్య, యెలకతుర్తి -ప్రథమ-, శ్రీ రాజమౌళి, వేములవాడ -ద్వితీయ-, వ్యాసరచన, శ్రీ రాజప్రకాష్‌రెడ్డి, ప్రభుత్వోన్నత పాఠశాల, మంథని -ప్రథమ-, శ్రీ బి. వెంకటేశ్వరరావు, జగిత్యాల -ద్వితీయ-, రచనాపఠనం - శ్రీ కె. నరసింహాచారి, గాలిపల్లి -ప్రథమ-, శ్రీ ఎల్. సత్యరాజేశ్వరరావు, మంథని -ద్వితీయ-, అత్యధిక సంఖ్యలో ప్రదర్శన వస్తువులను పంపినందుకు శ్రీ పి. నరసింహస్వామి -వేములవాడ- కు ప్రత్యేక బహుమతి ఒసంగబడినది.



రోజు 3 ఆటలు: 2-00, 6-00, 9-80

నేటినుండి సంగారెడ్డి, చౌటుప్పలకు సిటీ సర్వీసు బస్సులు

హైదరాబాదు, డిసెం 22

శాస్త్రి రోడ్డురవాణా కార్పొరేషన్ అధికారులు నేటినుండి సంగారెడ్డి, చౌటుప్పలలకురెండు సిటీసర్వీసులను నిర్వహిస్తున్నారు. కోర్టుల్లోను, ప్రభుత్వ కార్యాలయాల్లోను పనులుండి నగరానికివచ్చే పల్లెప్రజల సౌకర్యార్థం ఈ సర్వీసులు నడుపబడుతున్నాయి. సిటీరూట్లలోవలె కాకుండా ఈ బస్సుల్లో ప్రయాణీకులు పాలడబ్బాలు, కూరగాయలతట్టలు వగైరా తెచ్చుకోడానికి అనుమతిస్తారు.

సంగారెడ్డి బస్సు ఉదయము 6-30 కు సంగారెడ్డిలో బైలుదేరి రామచంద్రాపురం భారీ విద్యుత్పరికరాల కర్మాగారం ప్రవేశానికి 7-25 లకు వస్తుంది, హైదరాబాదుకు8-40కు చేర్తుంది. తిరిగి అది సాయంత్రము 7 గంటలకు బైలుదేరి రాత్రి 9-15 లకు సంగారెడ్డి చేర్తుంది. చౌటుప్పలలో బస్సు ఉదయం 7 గంటలకు బైలుదేరి నీకింద్రాబాదుకు ఉదయం 8-55 లకు చేర్తుంది తిరుగుప్రయాణంలో ఈబస్సు సాయంత్రం 6 గంటలకు బైలుదేరి 7-55 లకు చౌటుప్పల చేర్తుంది.

న్యూస్‌ప్రింటు కొరత

పత్రికలు మూతపడేటంత ప్రమాదమేమీ లేదని శ్రీమతి ఇందిరా గాంధి

న్యూఢిల్లీ, డిసెం 22

న్యూస్‌ప్రింటు కొరతకారణముగా వార్తాపత్రికలు మూతపడేటంత ప్రమాదమేమీలేదని నేడురాజ్యసభలో కేంద్ర సమాచార మంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు. వచ్చేసైనిక్సింగ్ సమయం-1965 ఏప్రిల్ నుండి 1966 మార్చి వరకు - న్యూస్‌ప్రింటు దిగుమతులపై విదేశీద్రవ్యం సీలింగ్‌కు లోబడే మొత్తాన్ని కేటాయించేందుకు చర్యలు ఈవరకే తీసుకోడం జరుగుతున్నదని ఆమె అన్నారు. ——

మరిపెడలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

మరిపెడ,, డిసెం 22

వరంగల్ జిల్లా మరిపెడగ్రామంలో రాష్ట్ర కుటుంబ నియంత్రణసంస్థవారు కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌ల శిబిరాన్ని 20, 21 తేదీలలో నిర్వహించారు. సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి ప్రేంలతా గుప్త, కార్యదర్శిని శ్రీమతి సుశీలనానపరోత్తమరెడ్డి, ప్రజారోగ్య శాఖ కుటుంబ నియంత్రణ విభాగము అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ మతి డా॥ కె. జానకి సుబ్రహ్మణ్య ఈశిబిరాన్ని సందర్శించారు.

వరంగల్‌లోని సంచార సర్జికల్ యూనిట్‌వారు ఈ శిబిరంలో రెండు దివాలలోను 87 మందికి ఆపరేషన్‌లు చేశారు.

నగరంలో నేడు

రాంకోట్ లోని సరోజినీదేవిస్మారక మందిరంలో కుటుంబ నియంత్రణపై ఒక గోష్ఠి నేటి సాయంత్రం 6 గంటలకు శ్రీమతి డా॥ రాంకాబాయి సత్యశేకర్ అధ్యక్షతన జరుగుతుంది. దీన్ని ఆరోగ్యమంత్రి డా॥ చెన్నారెడ్డి ప్రారంభిస్తారు. రాష్ట్ర కుటుంబ నియంత్రణ సంస్థ ఏర్పాటుచేసిన ఈ గోష్ఠి అనంతరం కుటుంబ నియంత్రణ చలనచిత్ర ప్రదర్శనం ఉంటుంది.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తికిగల వనరులు

వినియోగంలోనికితెచ్చుకోవాల్సినఆవశ్యకత

హైదరాబాదు, డిసెం 22

బొగ్గునుండి విద్యుచ్ఛక్తి తయారీకి పథకాల రూపొందించడం మంచిదని శాస్త్రీయ మరియు పారిశ్రామిక పరిశోధనా కౌన్సిల్ డైరెక్టరు డా॥ హుసేన్ జహీరు నేడుకోరారు కేవలం జలవిద్యుచ్ఛక్తే మన అవసరాలు తీర్చలేదన్నారు.

ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్సు ఆంధ్రప్రదేశ్ కేంద్రం 27వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభిస్తూ డా॥ జహీర్ హుసేన్ దాదాపు 80 శాతం వివిధదేశాలలో ధర్మల్ విద్యుచ్ఛక్తే వాడబడుతున్నదని ఇప్పుడిప్పుడు అణువిద్యుచ్ఛక్తి తయారు చేయబడుతున్నదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో బొగ్గుగనులకు కొదవలేదని అందువల్ల బొగ్గునుండి విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసే విషయమై ఇంజనీర్లు ఆలోచించాలని వీరు కోరారు దేశ అవసరాలకు తగినటుల విద్యావిధానాన్ని మార్చాలని గూడా వీరు కోరారు- వివిధ రంగాలకు వలసిన సాంకేతిక వ్యక్తులకొరత తీర్చడానికయి తగిన శిక్షణాకార్యక్రమాలు రూపొందించాలని వీరన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తి పాత్రెక్షుల చీఫ్ ఇంజనీర్ వి. పార్వతీశం మూడుమిలియన్ కిలోవాట్ల జల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలశక్తి మన రాష్ట్రానికి కలదని ఇంకా విద్యుచ్ఛక్తి ఉత్పాదనకై వాల్గులేట మిలియన్ల బొగ్గు నిల్వలుకలవని విద్యుచ్ఛక్తి ఉత్పాదక పథకాల అమలుకు మనకున్న ఒక్కటే ఒక్క అవరోధం రవాణాన్ని సమకూర్చుకోవడమని అన్నారువీరు. వాల్గవ ప్రణాళికాంతం వరకు మన రాష్ట్రం విద్యుచ్ఛక్తి విషయంలో స్వయం సమృద్ధం కాగలదన్నారు.

....×

600 మంది మాజీ సైనిక అధికారులకు ఉపాధి కల్పన

న్యూఢిల్లీ, డిసెం 22

ఇంతవరకూ రక్షణసేవల అనుసంధాన సంస్థద్వారా సుమారు 600మంది ఆఫీసర్లకు, రాష్ట్ర ప్రభుత్వాలలోనూ కేంద్ర ప్రభుత్వములోనూ పైగ్రేటు రంగంలోనూ ఉద్యోగాలు సమకూర్చబడినాయి.

రక్షణ సేవలనుంచి విడుదలయిన ఆఫీసర్లకూ, రిటైరైన ఆఫీసర్లకూ ఉద్యోగాలను సమకూర్చడం, సివిల్ ఉద్యోగాలకు తగినట్టుగా వారికి శిక్షణ ఇవ్వడం-ఈ విషయాలలో రక్షణసేవల అనుసంధాన సంస్థ సహాయము చేస్తుంటుంది-

—....

అఖిలభారత సర్వోదయ సమ్మేళనం

వాగిపూర్, డిసెం 22

అఖిలభారత సర్వోదయ సమ్మేళనాన్ని వచ్చే ఏప్రిల్‌లో నాగపూరులో జరుపుటకు మహారాష్ట్ర సర్వోదయ కార్యకర్తలు నిన్న ఇక్కడ నిర్ణయించారు-

నాగపూరు సర్వోదయ కార్యకర్తలు ఈ సభల నిర్వహణకయి తగు ఏర్పాట్లు చేస్తారు.

....—

రాష్ట్రానికి చెందిన రెండు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, డిసెం 22

1964 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్-ఆంధ్రప్రాంత-ప్రాయివేటు అడవుల సంరక్షణ -సవరణ-బిల్లుకూ, ఆంధ్రప్రదేశ్ -తెలంగాణప్రాంత- విలీనం చేసుకున్న లంకల -సవరణ- బిల్లుకూ రాష్ట్రపతి ఆమోదం లభించింది.

మొదటి బిల్లు, 1954వ సంవత్సరపు ప్రధాన చట్టాన్ని కాసనాల పట్టికలో కాళ్ళతంగా చేర్చడానికి ఉద్దేశించబడింది. రెండవ బిల్లు ఆంధ్రప్రాంతానికి చెందిన కొన్ని నిబంధనలు ఆ లంకలకూ ఎన్నడూ విస్తరింపచేయలేదని లేక అక్కడ అమలులో లేనట్లు పరిగణించడానికీ, ఆ లంకలలో మరికొన్ని చట్టాలు ఎన్నడూ రద్దుకానట్లు పరిగణించడానికీ 1951వ సంవత్సరపు మూలశాసనాన్ని సవరించడానికి ఉద్దేశించబడింది.

బొగ్గుతయారీ ఉత్తర్వు తెలంగాణాప్రాంతానికి వర్తింపు

హైదరాబాదు, డిసెం 22

"1956వ సం-పు అత్యవసర పదార్థాల నియంత్రణ, అధిగ్రహణ -టి-పి-చట్టం"క్రింద జారీచేసిన 1956వ సం.పు బొగ్గుతయారీ - రవాణా-ఉత్తర్వును, 1964 డిసెంబరు 9వ తేదీ గెజెటులో ప్రచురింపబడిన ఒక ప్రకటనద్వారా ఇప్పుడు తెలంగాణా ప్రాంతానికి కూడా వర్తింపజేశారు.

ఈ చట్టనిబంధనల క్రింద బొగ్గును తయారుచేయడానికి కానీ, కాల్చడానికికానీ పట్టా భూములలోని చెట్లను నైతం, డివిజనల్ అటవీశాఖాధికారి అనుమతి పొందకుండా నరకడము, రవాణా చేయడం తెలంగాణా ప్రాంతంలో కూడా నేరం క్రింద శిక్షార్హమవుతాయి. ఈనిబంధనను ఉల్లంఘించిన సందర్భంలో బొగ్గునూ, శకటాలనూ జప్తుచేసుకోవడం జరుగుతుంది. నేరస్థుడిని ప్రాసిక్యూట్ చేస్తారు.

కనుక ఉత్తర్వు గెజెటులో ప్రచురించబడిన 30 రోజులలోగా బొగ్గు కాల్చడానికి సన్నద్ధము జరుపుతున్న పనులకు ఆయా డివిజనల్ అటవీ శాఖాధికారి వద్దనుంచి పర్మిట్లు పొందాలి.

.....

విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాదు, డిసెం 22

కరీంనగర్ జిల్లా, సిరిసిల్లా తాలూకా, తంగిళ్ళపల్లి గ్రామంలో 8పారిశ్రామిక సర్వీసులకు, 46వ్యవసాయ సర్వీసులకు, 33 ఇండ్లకు, 23 వీధిదీపాలకు రూ. 1,46,100ల వ్యయముతో విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి సంబంధించిన ప్రతిపాదనను విద్యుచ్ఛక్తి వ్యవహారాల మండలి చీఫుఇంజనీరు ఆమోదించారు.

—....

సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ సమావేశం

హైదరాబాదు, డిసెం 22

సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటి -1964-65-తొలిసమావేశం, హైదరాబాదు శాసనసభా భవనాలలోని కమిటీ గదిలో డిశంబరు 28వ తేదీ సాయంత్రం 3గంటలకు జరుగుతుంది మర్నాడు కూడా అదే సమయానికి ఈ కమిటీవారు సమావేశమవుతారు అనందర్భంలో వారు ఆంధ్రప్రదేశ్ జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితుల చట్టంక్రింద జారీచేసిన ప్రకటనలనూ, నియమావళినీ పరిశీలిస్తారు.

మంగోలియాను కబళించడానికి మావో విఫల ప్రయత్నాలు

న్యూఢిల్లీ, డిసెం 22

మంగోలియానుకబళించి చైనాలో ఒక రాష్ట్రంగా మార్చడానికి జరిగిన ప్రయత్నాలన్నీ విఫలం కావడముతో పెకింగ్ పెద్దలకు పెద్ద ఆశాభంగము కలిగింది. అందువల్లనే వారు మంగోలియాతో చిలిపి కజ్జాలకు దిగుతున్నారు.

ఇటీవల మంగోలియా రాజధాని నగరము ఉలాన్ బాటారులో సైకిల్ పందెపు పోటీలలో పాల్గొంటున్న చైనా, మంగోలియా దేశాల క్రీడాకారులు "స్నేహపూర్వకంగా" సమావేశము అయిన సందర్భంలో చైనా ప్రతినిధుల ప్రవర్తన అసభ్యకరంగా, మర్యాదారహితంగా ఉన్నదని మంగోలియా ప్రభుత్వం బహిరంగముగానే విమర్శించడం జరిగింది. మంగోలియా పౌరుల, ప్రజాస్వామ్య శాలూకు పెద్దలస్వేచ్ఛా స్వాతంత్ర్యాలకుభంగం కలిగించడానికి చైనా వారు ప్రయత్నించారనికూడా తొంతమంది మంగోలియా ప్రభుత్వ అధికారులు ఫిర్యాదు చేశారు.

పెకింగ్ పన్నాగం

ఉలాన్ బాటారులో జరిగిన సైకిల్ పోటీలలో చైనా క్రీడాకారులలో ఒకడు మంగోలియా క్రీడాకారునిని నియమ నిబంధనలకు విరుద్ధంగా అవతలకు తోసివేశాడనీ నిర్లక్షిత నిర్ణయాలను తిరస్కరించి చాలా తలబిరుసుతనం ప్రదర్శించాడనీ మంగోలియా అధికారప్రతినిధులు ప్రకటించడము జరిగింది. దీన్నిబట్టి మంగోలియాను చైనాలో కలిపివేయడానికి పెకింగ్ పెద్దల-పన్నాగాలేమిటో స్పష్టమవుతున్నాయి.

కాని చైనాపెద్దలమునుపటి వాగ్దానాలుఇందుకు భిన్నముగా ఉన్నాయి. 1956లో మావో త్సేటుంగ్ అమెరికా దేశపు పత్రికా రచయిత శ్రీ ఎడ్గారు స్నోతో ఇలా అన్నారు. "చైనాలో ప్రజావిప్లవం విజయవంతం అయితే అవుటరు మంగోలియా తనంతటతానే స్వీయ అభిప్రాయసారంగా చైనా రిపబ్లికులో విలీనం అవుతుంది".

భిన్న అభిప్రాయాలు

కాని మంగోలియన్ల అభిప్రాయము ఇందుకు భిన్నముగా ఉన్నది. ఎన్నడో చైనాను పరిపాలించిన మాంచూరాజవంశీకులు మంగోలియాను జయించారు. కనుక మంగోలియా పూర్తిగా తమకు ఊడిగం చెయ్యాలని చైనా వాదించడం ప్రారంభించింది. కాని మంగోలియా వారిఆటలు సాగనివ్వలేదు 17వ శతాబ్దానికి పూర్వంనుంచీ మంగోలియాసర్వస్వతంత్రతంగాఉంటూ వచ్చింది మధ్యలో కొంతకాలం స్వాతంత్ర్యంపోగొట్టుకొన్నా 1961లో మంగోలియాతిరిగిస్వతంత్ర రాజ్యంఅయింది.

చైనావారి ఆటలు సాగనిస్తే ఇన్నరు మంగోలియా ప్రజలకూ, చైనాలోని ఇతర అల్పసంఖ్యాక వర్గాల ప్రజలకూ పట్టినగతే తమకూ పడుతుందని మంగోలియా ప్రజలు భయపడడం అనుమానం అప్రమత్తులై ఉండడం జరిగింది.

—....

రాజ్య సభలో చర్చ

-మొదటి పేజి తరువాయి-

అనేక విషయాలు చర్చించారనీ ఈ సంఘటన కొంతవరకు ఉద్రిక్తత సడలింపునకు పరస్పర అవగాహనకు దోహదము చేయగలదన్నారు.

ఇటీవల తమ రష్యా, లండన్ పర్యటనలను కూడా స్వర్ణసింగ్ ప్రస్తావించారు. శ్రీ డీన్‌రస్క్‌తోకూడ తాము ఇటీవల ఉభయదేశాలకు ప్రయోజనకరమైన విషయాలపై సంతృప్తికర చర్చలు జరిపామన్నారు.

భారత-పాక్ హోం మంత్రుల సమావేశం వాయిదా వేయవలసినదిగా పాకిస్తాన్ చేసిన విజ్ఞప్తి దురదృష్టకరమైనదని శ్రీ స్వరణ్ సింగ్ పేర్కొన్నారు-

కాంగో అంతర్గత వ్యవహారాలలో బైటి జోక్యం ఏమీ ఉండకూడదన్నదే భారత విధానమని శ్రీస్వరణ్ సింగ్ అన్నారు-

భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ వారు
యు. ఎస్. ఎస్. ఆర్ బృందము చే
ప్రదర్శింపబడు ఆకర్షణీయమైన
నృత్య, సంగీత కార్యక్రమాన్ని
హైదరాబాదు నగరములోని
రవీంద్రభారతి థియేటర్‌లో సమర్పింతురు
ఈ కార్యక్రమాలు
1964 డిసెంబర్ 26, 27, 28 తేదీలలో
సాయంత్రం 6-30 గంటలకు వుంటాయి.
ప్రవేశ రుసుము:- రూ. 10, 5, 3 మరియు 2
టిక్కెట్లు ఈ క్రింది చోట్ల దొరుకుతాయి.
1. ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్.
2. రవీంద్రభారతి థియేటర్. DA 64/498

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
వేలం ప్రకటన
విషయం :- గినియారకం గడ్డిసాగుదల కొరకు అంబర్‌పేట డిస్పోజల్ సబ్‌డివిజన్‌లోగల 8 ఎకరములవ్యవసాయభూమి కౌలు
గినియారకం గడ్డి సాగుదలకొరకు డిస్పోజల్ వర్క్సు సబ్‌డివిజన్‌లో 8 ఎకరముల భూమి కౌలుకొరకు 9-1-1965 న అంబర్‌పేట రైనేజ్ డిస్పోజల్ వర్క్సు సూపరింటెండెంట్ & కెమిస్టు కార్యాలయంలో, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రైనేజ్ డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సమక్షంలో బహిరంగ వేలంపాట అమ్మబడును.
వేలంకు సంబంధించిన ఇతర వివరములను సూపరింటెండెంట్ కార్యాలయం డిస్పోజల్ వర్క్సు అంబర్‌పేట లేక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రైనేజ్ డివిజన్, మున్సిపల్ కార్పొరేషన్, లకిడీ-కా-పూల్, హైదరాబాద్- అం. ప్ర. ల నుండి పొందవచ్చును.
సం/ బి. వెంకటరత్నం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
రైనేజ్ డివిజన్, హైదరాబాద్,
మున్సిపల్ కార్పొరేషన్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చిట్ టెండరు నోటీస్
దిగువ కట్టడపనులు చేయుటకై రిజిష్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధవహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలో సాయంత్రము 3-00 గంటల వరకు హైదరాబాదు ప్రధాన కార్యస్థానంలోగల మెడక్ సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే స్వీకరించబడును. అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరర్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడును.

క్ర. సం.	పనుల పేర్లు	కంట్రాక్ట్ పద్ధతి	బయానా ధనం మొత్తము	అగ్రిమెంట్ బాండ్ సమయమున చెల్లించవలసిన సెక్యూరిటీధరావతు	పని పూర్తి చేయు కాలము	టెండరు పత్రముల ధర అమ్మకపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకపు తేది	టెండరుపత్రము లైదరఖాస్తు స్వీకరింపబడు ఆఖరు తేది
1.	శంకర్ సముద్రము చెరువు యొక్క గండ్లు నింపుట మరియు ఇతర మరమ్మతులు చేయుట, కానాగ్‌పల్లి గ్రామము, వనపర్తి తా॥ మహబూబ్‌నగరు జిల్లా.	L. S.	రు. 12,500/-	రు. 12,500/-	1965 చివర ఆఖర 30-6-1965	*	4-1-1965	29-12-64 నుంచి 2-1-1965	30-12-1964
2. (a)	సరళాసాగరు డాము యొక్క గండి నింపుట మరియు ఇతర మరమ్మతులు చేయుట, వనపర్తి తా॥ మహబూబ్ నగరు జిల్లా	L. S.	3,125/-	3,125/-	"	*	"	"	"
(b)	సరళాసాగరు డాము యొక్క కుడివైపు కాలువ మీద దంతబూరు వాగుకు అడ్డముగా సైఫను నిర్మాణము, మహబూబ్‌నగరు జిల్లా.	L. S.	4,875/-	4,875/-	"	*	"	"	"
3.	శ్రీహరి సముద్రము చెరువుకు మత్తడి పెంచుట మరియు తదితర మరమ్మతులు చేయుట, సింగతము గ్రామము, కొల్లాపురం తా॥ మహబూబ్‌నగరు జిల్లా.	L. S.	4,875/-	4,875/-	"	*	"	"	"
4.	నిజామాబాదు జిల్లా బిచ్కుంద కామారెడ్డి రోడ్ కిలో 179-00 మైలు (8/4) కైలాసు వాగుపై కాలువ నిర్మాణము.	L. S.	3,080/-	3,080/-	12 నెలలు	*	31-12-64	26-12-64 నుండి 30-12-64	26-12-1964

* నోట్:- టెండరు పత్రముల కొల టెండరు పత్రములు కొనే సమయమందు చెల్లించబడును.

ప్లానులు స్పెసిఫికేషన్‌లతో సహా టెండరుపత్రములు దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయము నుండి అమ్మకపు పన్నుతోసహా రొఖ్ఖంగా చెల్లించి పైకొనియబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు ఏరోజునైన ఉదయం 10-30 గంటలనుండి సాయంత్రము 5-00 గంటల వరకు పొందవచ్చును.
(యం. శివరాం రెడ్డి)
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. మెదక సర్కిల్, హెడ్‌క్వార్టర్స్, హైదరాబాదు.

25-12-64 శుక్రవారం ఉ॥ 11-30కు గొప్ప విడుదల
కాన్యమైన సంగీతం, నేత్రపర్వమైన నృత్యాలతో ప్రేక్షకుల నాకర్షించే మహత్తర పౌరాణిక గాథా చిత్రం
జాయ్ ఫిల్మ్స్:
వీర భీమసేన్
తా: దారాసింగ్, ముంతాజ్, అనితగుహ, మహిపాల్, సాహుమోదక్, రణ్‌ధ్వా, కింగ్‌కాంగ్, టైగర్ తోగేంద్రసింగ్, సాదాగర్‌సింగ్, తివారి, సుమిత్రాదేవి.
దర్శకత్వం: చంద్రకాంత్. సంగీతం: సి. రామ్‌చంద్ర. పాటలు: ప్రదీప్.
దిల్షాద్-హైదరాబాద్ మనోహర్-సికింద్రాబాద్
శుక్ర, శని, ఆదివారం 4 ఆటలు: 11-30, 2-45, 6-00, 9-80
మరియు మార్కండేయ-వరంగల్
—మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్.

for the GPulbished by N. Narotham Reddy M. A.
olkonabPudlications Ltd.
GolkondaPrinting Press Hyderabd- [A. P.]